తరంగాలు

రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న ' తరంగాలు ' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

94949 23460



ఎడిటర్ : రచ్చం నారరాజు

RNI . TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్

ఆదివారం

30 మార్చి 2025

సంపుటి : 273

సంచిక : 2

పేజీలు : 12

వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa

Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna




తరంగాలు

రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

94949 23460



ఎడిటర్ : రత్నం నాగరాజు

RNI . TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్

ఆదివారం

30 మార్చి 2025

సంపుటి : 273

సంచిక : 2

పేజీలు : 12

వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa

Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna




తరంగాలు

రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

94949 23460

ఎడిటర్ : రత్నం నారాయణ

RNI . TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్

ఆదివారం

30 మార్చి 2025

సంపుటి : 273

సంచిక : 2

పేజీలు : 12

వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa

Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna




పాఠకులకు, ఏజెంట్లకు, ప్రకటనకర్తలకు శ్రేయోభిలాషులకు

ఉగాది శుభాకాంక్షలు

పండుగ సందర్భంగా నేడు మా కార్యాలయానికి సెలవు. సోమవారం పత్రిక వెలువడదు. పునర్దర్శనం మంగళవారం

# ధర ఎక్కువైనా వెనక్కి పోవద్దు

**హైదరాబాద్‌లో లింక్ రోడ్ల నిర్మాణం**

- ట్రాఫిక్ రద్దీని తగ్గించేలా నిర్మాణాలు
- భూసేకరణకు వెనకాడకుండా రోడ్లు
- అధికారులతో సమీక్షలో సీఎం రేవంత్ రెడ్డి





**హైదరాబాద్, తరంగాలు**

హైదరాబాద్ నగరంలో ప్రజావసరాలకు అనుగుణంగా లింక్ రోడ్ల నిర్మాణం చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. రోడ్ల విస్తరణకు అవసరమైన చోట భూసేకరణ చేపట్టాలని, ధర ఎక్కువైనా వెనక్కి పోవద్దని అన్నారు. ఆయా రహదారుల నిర్మాణంతో ప్రయాణికుల ఇబ్బందులు తొలగిపోవడంతో పాటు వారికి సమయం కలిసి వచ్చేలా -మిగతా 2 లో

## హిమాచల్ నుంచి విద్యుత్ కొనుగోళ్లు



- సీఎం సుఖ్వీందర్ సమక్షంలో ఎంవోయూ
- నిరంతరంగా విద్యుత్ లభ్యతే కారణమన్న భట్టి

**సిమ్లా, తరంగాలు**

తెలంగాణలో వేగంగా పెరుగుతోన్న విద్యుత్ డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకొని అవసరమైన విద్యుత్ కొనుగోలుకు ప్రభుత్వం సిద్ధమయ్యింది. ఈ మేరకు హిమాచల్‌తో ఒప్పందాన్ని చేసుకుంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఛత్తీస్‌ఘడ్‌తో ఒప్పందం చేసుకోగా ఇప్పుడు హిమాచల్‌తో ప్రభుత్వం ఎంవోయూ కుదుర్చుకుంది. తెలంగాణ క్లీన్ అండ్ -మిగతా 2 లో

## దండకారణ్యంలో కాల్పుల మోత




- సుక్మా జిల్లాలో భారీ ఎన్‌కౌంటర్..
- 20 మంది మావోయిస్టులు మృతి

**కొత్తగూడెం,తరంగాలు**

ఛత్తీస్‌గఢ్ దండకారణ్యంలో మరోసారి తుపాకుల మోత మోగింది . పచ్చటి ప్రకృతి వనంలో నెత్తుటేర్లు పారాయి. భద్రతా దళాలు, మావోయిస్టులకు మధ్య శనివారం ఉదయం జరిగిన భీకర పోరులో 20 మంది మావోయిస్టులు మృతి చెందారు. సుక్మా జిల్లా గోగుండ అటవీ ప్రాంతంలో మావోయిస్టులు ఉన్నారన్న విశ్వసనీయ సమాచారం మేరకు సీఆర్పీఎఫ్, డీఆర్జీ భద్రతా దళాలు సంయుక్తంగా సెర్చింగ్ ఆపరేషన్ -మిగతా 2 లో

## ఆఫ్‌షోర్ మైనింగ్ అనుమతులు వద్దు



ప్రధాని మోడీకి రాహుల్ లేఖ

**న్యూఢిల్లీ, తరంగాలు**

ఆఫ్‌షోర్ మైనింగ్ అనుమతిపై లోక సభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ లీడర్ రాహుల్‌గాంధీ ప్రధాని మోదీకి లేఖ రాశారు. కేరళ, గుజరాత్, అండమాన్ నికోబార్ దీవుల తీరం వెంబడి ఆఫ్‌షోర్ మైనింగ్‌కు అనుమతి ఇవ్వాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు-లేఖలో పేర్కొన్నారు. కేంద్రం నిర్ణయంతో లక్షలాది మంది మత్స్యకారుల -మిగతా 2 లో

# ఆదర్శం కోసం పుట్టిన పార్టీ టీడీపీ

**టీడీపీలో కార్యకర్తలే ఫస్ట్..తరవాతే నాయకులు**



- మనమంతా వారసులమే కానీ..నాయకులం కాము
- పార్టీ ఆవిర్భావ వేడుకల్లో చంద్రబాబు వెల్లడి

**అమరావతి, తరంగాలు**

ఒక మహనీయుడి విజన్ తెలుగుదేశం పార్టీ అని... ఎన్టీఆర్ వంటి వ్యక్తి మళ్లీ పుట్టరని టీడీపీ అధినేత, సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. ఒక ఆదర్శం కోసం పుట్టిన పార్టీ టీడీపీ అని చెప్పుకొచ్చారు. పార్టీ పెట్టిన 9 నెలల్లో అధికారంలోకి వచ్చిన ఏకైక పార్టీ టీడీపీ అని అన్నారు. యువతను రాజకీయాల్లోకి తెచ్చిన నేత ఎన్టీఆర్ అని తెలిపారు. పార్టీకి మనమంతా వారసులమని.. పెత్తందారులం కాదన్నారు. 'నేను కూడా పార్టీకి అధ్యక్షుడిని.. టీమ్ లీడర్‌ను మాత్రమే. -మిగతా 2 లో

## బీసీ రిజర్వేషన్‌పై బీజేపీ చిత్తశుద్ధిని చాటుకోవాలి



- నాడు బీసీలకు బీఆర్ఎస్ పెద్దపీట..
- మోసం చేస్తే గుణపాఠం తప్పదు : కవిత

**హైదరాబాద్, తరంగాలు**

బీసీల రిజర్వేషన్ బిల్లుపై బీజేపీ పార్టీ చిత్తశుద్ధిని చాటుకోవాలని ఎమ్మెల్సీ కవిత అన్నారు. కామారెడ్డిలో శనివారం బీసీ రౌండ్ టేబుల్ సమావేశంలో ఆమె మాట్లాడుతూ రాష్ట్ర చట్టసభలు ఆమోదించిన బీసీ బిల్లుల స్థితిపై ప్రభుత్వం ప్రకటన చేయాలని కోరారు. ఈ బిల్లులను కేంద్రం ఆమోదించడంపై కాంగ్రెస్, బీజేపీ పార్టీలు సమాధానం చెప్పాలని అన్నారు. -మిగతా 2 లో

## భూ ప్రకంపనలతో వణికిపోతున్న జనాలు

- వెయ్యికి దాటిన మృతుల సంఖ్య

మయన్మార్‌లో వరుస భూకంపాలు
ముమ్మరంగా సహాయక చర్యలు
భారత్ సాయం అందచేత...
ఆపరేషన్ బ్రహ్మగా నామకరణం



**న్యూఢిల్లీ, తరంగాలు**

మయన్మార్, థాయ్‌లాండ్‌లో సంభవించిన భూకంపం తీవ్ర విషాదాన్ని మిగలల్చింది. మయన్మార్‌లో మరోమారు శనివారం భూకంపం సంభవించడంతో ప్రజలు వణికిపోయారు. ఇప్పటి వరకు భూకంపంతో 1600మందికి పైగా -మిగతా 2 లో

## సన్నబియ్యం పంపిణీ చారిత్రాత్మక నిర్ణయం

- నేడు సీఎం రేవంత్ చేతుల మీదుగా ప్రారంభం
- దేశంలో తెలంగాణలో మాత్రమే పంపిణీ
- సన్న బియ్యంతో అదనంగా 2800 కోట్ల భారం
- పౌరసరఫరాల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి



**సూర్యాపేట, తరంగాలు**

:సన్నబియ్యం పంపిణీ రాష్ట్ర చరిత్రలో నిలిచి పోయే కార్యక్రమమని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ఉగాది రోజున ఇది ప్రారంభం కానుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. ఉగాది రోజు -మిగతా 2 లో

# దండకారణ్యంలో కాల్పుల మోత

(మొదటి తరువాయి)

నిర్వహించాయి. ఈ క్రమంలో వారికి తారాసపడిన మావోయిస్టులు.. జవాన్లపై కాల్పులు జరిపారు. అప్పటికే ఆ ప్రాంతంలో భారీగా మోహరించిన భద్రతా దళాలు నలుదిక్కులా చుట్టూ ముట్టి ఎదురుకాల్పులను ప్రారంభించాయి. ఇరు వర్గాల మధ్య విడతలవారీగా ఉదయం నుంచి కాల్పులు కొనసాగుతూనే ఉన్నాయి. మృతుల్లో డీవీసీఎం జగదీశ్ కూడా ఉన్నట్లు సమాచారం. ఇప్పటి వరకు సుమారు 20 మృతదేహాలను స్వాదీనం చేసుకున్నట్లు ప్రాథమికంగా తెలుస్తున్నది. భద్రతా బలగాల కాల్పుల్లో మరికొందరు మావోయిస్టులు తీవ్రంగా గాయపడినట్లు పోలీసు వర్గాలు పేర్కొన్నాయి.ఆపరేషన్ 'కగార్'లో భాగంగా దండకారణ్యంలో మావోయిస్టుల వేట కొనసాగుతున్నది. ఇటీవల ఛత్తీస్‌గఢ్ జిల్లాల్లో జరిగిన పలు ఎన్‌కౌంటర్లను ఉద్దేశించి కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా.. ఎక్స్ వేదికగా ప్రకటన చేశారు. 2026 మార్చి 31 నాటికి మావోయిజాన్ని పూర్తిగా నిర్మూలించడమే లక్ష్యంగా ఆపరేషన్ కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ప్రస్తుతం జరుగుతున్న పరిణామాల దృష్ట్యా నక్షలిజాన్ని తుద ముట్టించడమే లక్ష్యంగా కేంద్రం వ్యూహాలు రచించినట్లు అవగతమవుతుంది. బస్తర్ రేంజ్ పరిధిలో జరిగిన ఎదురు కాల్పుల్లో ఇప్పటివరకు సుమారు 100 కి పైగానే మావోయిస్టులు మృతి చెందారు. ప్రస్తుతం సుకుమా జిల్లాలో కొనసాగుతున్న ఈ ఆపరేషన్లో మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉంది. ఆ ప్రాంతంలో ఇంకా ఎదురు కాల్పులు కొనసాగుతున్నాయి. ఈ ఘటనపై ఉన్నతాధికారులు అధికారికంగా ధ్రువీకరించాల్సి ఉంది.

# ఆదర్శం కోసం పుట్టిన పార్టీ టీడీపీ

(మొదటి తరువాయి)

నా చుట్టూ తిరిగితే పదవులు రావు.. క్షేత్రస్థాయిలో పనిచేస్తేనే పదవులని అన్నారు. టీడీపీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేళ పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో బాబు మాట్లాడారు. పార్టీ శ్రేణులకు శుభాకాంక్షలు తెలిపారు. టీడీపీలో కార్యకర్తలే ఫస్ట్.. తర్వాతే నాయకులన్నారు. మంచికి మంచిగా ఉంటా.. లేదంటే తాట తీస్తానని హెచ్చరించారు. ఎవరు తప్పు చేసినా శిక్షించాల్సిందే అని అన్నారు. పార్టీలో కొత్తవాళ్లు, పాతవాళ్లు కలిసి పనిచేయాలని సూచించారు. కార్యకర్తలు హుషారుగా ఉంటే పార్టీకి ఓటమి ఉండదన్నారు. కార్యకర్తల్లో జోష్ తగ్గినప్పుడే ఇతర పార్టీలకు కొమ్ములొస్తాయన్నారు. తన జీవితంలో ఓటమిని అంగీకరించనని.. ఏపీని అభివృద్ధి చేసి నెంబర్ 1గా నిలబెడతానని స్పష్టం చేశారు. ప్రతి కార్యకర్తకు న్యాయం చేసే బాధ్యత తనదన్నారు. క్షేత్రస్థాయిలో పనిచేసేవారికి అండగా ఉంటానని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. రాష్ట్రంలో యువతకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శుభవార్త చెప్పారు. ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న డీఎస్సీపై సీఎం కీలక ప్రకటన చేశారు. ఏప్రిల్‌లో మెగా డీఎస్సీ నోటిఫికేషన్‌ను ఇవ్వనున్నట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు. అలాగే మేలో తల్లికి వందనం పథకం అమలులోకి తీసుకువస్తామని తెలిపారు. అంతేకాకుండా రేపు మరో చరిత్రకు శ్రీకారం చుట్టబోతున్నామని చెప్పారు. పేదరికం లేని సమాజం కోసం పీ4, మార్గదర్శి – బంగారు కుటుంబం తీసుకొస్తున్నామని తెలిపారు. సంపద సృష్టించాలి.. ఆ సంపద పేదలకు చేరాలనేదే తన లక్ష్యమని స్పష్టం చేశారు. పేదరిక నిర్మూలనకు అందరూ సహకరించాలని కోరారు. జనాభా పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఇద్దరు పిల్లలకు తక్కువ కాకుండా కనాలని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. టీడీపీని లేకుండా చేయాలని చాలా మంది చూశారని.. టీడీపీని నాశనం చేయాలనుకున్నవారు కాలగర్భంలో కలిసిపోయారన్నారు. పార్టీని స్థాపించిన ముహూర్త బలం చాలా గొప్పదని తెలిపారు.తెలుగువారు ఉన్నంత రకు టీడీపీ ఉంటుందని వెల్లడించారు. తెలుగువారికి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చిన జెండా టీ–డీపీ అని అన్నారు. అన్ని వర్గాలకు టీ–డీపీ న్యాయం చేస్తుందని చెప్పారు. బీసీలంటే సమాజానికి వెన్నెముక అని గుర్తించిన పార్టీ టీ–డీపీ అని.. పదవుల్లో అన్ని సామాజిక వర్గాలకు ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. పార్లమెంట్‌లో ప్రధాన ప్రతిపక్షంగా పనిచేసిన పార్టీ టీ–డీపీ అని.. చరిత్రలో టీ–డీపీ నాటి స్వర్ణయుగం అని చెప్పుకునే రోజులు వస్తాయని అన్నారు. ఏపీని అప్పుల కుప్పగా మార్చి వెళ్లారని మండిపడ్డారు. విధ్వంసమైన రాష్ట్రాన్ని నిలబెట్టాలని ఆలోచించామని.. రాష్ట్రం కోసం జనసేన, బీజేపీతో జతకట్టామని తెలిపారు. 93 శాతం స్ట్రయిక్ రేట్‌తో అద్భుత విజయం సాధించామని.. నాడు టీ–డీపీ చేసిన పనులతో ఇప్పుడు తెలంగాణ నెంబర్ వన్‌గా ఉందన్నారు. ఐటీ– విప్లవాన్ని తీసుకొచ్చింది తెలుగుదేశం పార్టీయే అని చెప్పుకొచ్చారు.

# భూ ప్రకంపనలతో వణికిపోతున్న జనాలు

(మొదటి తరువాయి)

మృతి చెందినట్లు తెలుస్తోంది. మయన్మార్, థాయ్‌లాండ్ దేశాలను శుక్రవారం రెండు అత్యంత శక్తిమంతమైన భూకంపాలు కుదిపేసిన విషయం తెలిసిందే. నిమిషాల వ్యవధిలోనే చోటు చేసుకున్న భూ ప్రకంపనలతో మయన్మార్, థాయ్ దేశాలు వణికిపోయాయి. రోడ్లు, వంతెనలు, ఎయిర్‌పోర్ట్‌లు దెబ్బతిన్నాయి. అనేక భవనాలు నేలమట్టమయ్యాయి. ఈ విపత్తులో భారీగా ప్రాణ, ఆస్తి నష్టం సంభవించింది. ముఖ్యంగా మయన్మార్ ఈ విపత్తుకు తీవ్రంగా ప్రభావితమైంది. మృతుల సంఖ్య కూడా అక్కడ భారీగానే ఉంది. తాజా సమాచారం ప్రకారం రెండు దేశాల్లో భూకంపం కారణంగా ప్రాణాలు కోల్పోయిన వారి సంఖ్య 1,000 దాటింది. మయన్మార్‌లో కనీసం 1002 మంది మరణించినట్లు మయన్మార్ మిలిటరీ అధికారులు ఓ ప్రకటనలో వెల్లడించారు. మరో, 2376 మంది గాయపడినట్లు పేర్కొన్నారు. శిథిలాల కింద వందల మంది చిక్కుకున్నట్లు తెలిపారు. ప్రస్తుతం ప్రభావిత ప్రాంతాల్లో ముమ్మర సహాయ చర్యలు కొనసాగుతున్నట్లు వెల్లడించారు. శిథిలాల తొలగింపు తరవాత మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది. ఇదిలా ఉండగా.. బ్యాంకాక్ లో 10 మంది మరణించగా.. ఓ భారీ భవంతి కూలిన ఘటనలో దాదాపు 100 మంది నిర్మాణ కార్మికులు గల్లంతయ్యారు. అయితే రెండు దేశాల్లో మరణాల సంఖ్య 10 వేలు దాటే అవకాశం ఉన్నదని అమెరికా ఏజెన్సీ అంచనావేసింది. భూకంపం కారణంగా కూలిన 30 అంతస్థుల భవంతి కింద మరో 43 మంది చిక్కుకుపోయారు. వీరిని వెలికి తీసేందుకు సహాయకచర్యలు జరుగుతున్నాయి. అయితే మయన్మార్‌లో భూకంపం సంభవించిన వెంటనే ప్రధాన నరేంద్ర మోదీ ఆ దేశాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఇప్పటికే భారత్ నుంచి ఆ దేశానికి సహాయపు సామాగ్రిని విమానంలో పంపించారు. భూవిలయంతో వణికిపోయిన మయన్మార్‌ను తాజాగా మరిన్ని ప్రకంపనలు కలవరపెడుతున్నాయి. శుక్రవారం అత్యంత తీవ్రతతో పలుసార్లు కంపించగా.. శనివారం కూడా ప్రకంపనలు వస్తున్నాయి. ఉదయం 11.53 సమయంలో 4.3తీవ్రతతో భూమి కంపించింది. మధ్యాహ్నం 2.30 గంటల తర్వాత 3.8 తీవ్రతతో ఒకసారి, తాజాగా 2.50 గంటల సమయంలో 4.7 తీవ్రతతో మరోసారి ప్రకంపనలు వచ్చినట్లు– భారత్‌లోని నేషనల్ సెంటర్ ఫర్ సెస్మాలజీ వెల్లడించింది. భూకంప బాధిత దేశాన్ని ఆదుకునేందుకు అంతర్జాతీయ సమాజం తమవంతు సాయాన్ని పంపిస్తున్న సమయంలో తాజా ప్రకంపనలు ఆందోళనకు గురిచేస్తున్నాయి. మయన్మార్‌లోని ఓ ప్రాంతంలో భూకంపం తర్వాత భూమిలో నుంచి నీళు ఉబికి వస్తుండటం విస్మయానికి గురిచేసింది. ఒక్కోసారి వందల అడుగులు బోరు వేసినా దొరకని నీళ్లు భూకంపం దెబ్బకు పొంగుకుంటూ వస్తున్నాయని ఈ వీడియో చూసిన వాళ్లంతా నోరెళ్లబెట్టారు. అయితే.. భూకంపం వల్ల వాటర్ లైన్స్ పగిలిపోయి ఇలా అయి ఉండొచ్చని.. అంతేతప్ప ఇవి భూమి లోపల నుంచి వస్తున్న నీళ్లు కావని ఎక్కువ మంది నెటిజన్లు అభిప్రాయపడ్డారు. భూ ఫలకాల్లో మార్పులు సంభవించినప్పుడల్లా భూకంపాలు సంభవిస్తుంటాయి. నేపాల్, టిబెట్, భూటాన్, చైనాలోని ఎత్తైన ప్రాంతాలపై దీని ప్రభావం ఉంటుంది. భవిష్యత్‌లోనూ భూకంప ప్రమాదాలు పొంచి ఉన్నాయని సైంటిస్టులు హెచ్చరిస్తున్నారు. పలుచోట్ల ఎత్తైన ఆలయాలు, గోపురాలు కుప్పకూలాయి. మండాలెలో ఇర్రవడ్డీ నదిపై ఉన్న అతి పురాతన అవా బ్రిడ్జి కూలిపోయింది. ప్రకృతి విలయంతో వణికిన మయన్మార్, థాయ్‌లాండ్‌లను ఆదుకునేందుకు ప్రపంచ దేశాలు ముందుకొస్తున్నాయి. ఇప్పటికే భారత్.. 'ఆపరేషన్ బ్రహ్మ' కింద మయన్మార్‌కు 40 టన్నుల సహాయక సామగ్రిని పంపించింది. టెంట్లు, దుప్పట్లు–, స్లీపింగ్ బ్యాగులు, జనరేటర్లు ఆహార ప్యాకెట్లను అందించింది. 80 మంది ఎన్డీఆర్ఎఫ్ సిబ్బందిని కూడా పంపించింది. అటు–అమెరికా, ఇండోనేషియా, చైనాలు కూడా అవసరమైన సాయం అందిస్తామని ప్రకటించాయి.

# సన్నబియ్యం పంపిణీ చారిత్రాత్మక నిర్ణయం

(మొదటి తరువాయి)

ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పాటు మొత్తం కేబినెట్, ఎంపీలు హాజరు కాబోతున్నారని తెలిపారు. ప్రతి కార్యకర్త కుటుంబ సమేతంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నాలని చెప్పారు. శనివారం మెల్లచెరువు, చింతలపాలెం, మఠంపల్లి, మండలాల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతల సమావేశంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. తెల్లరేషన్ కార్డ్ దారులకు మూడు రంగుల కార్డ్... ఉన్నతులకు గ్రీన్ కార్డ్ అందజేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమైందని అన్నారు. రాష్ట్రంలో 84శాతం జనాభాకు మేలు చేసే కార్యక్రమం చేపట్టబోతున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఉగాది రోజున ఆదివారం హుజూర్‌నగర్ వేదికగా ఈ పథకాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభిస్తారని తెలిపారు. ఏప్రిల్ 1 నుంచి అర్హులందరికీ రాష్ట్రవ్యాప్తంగా పంపిణీ చేస్తామని చెప్పారు. రాష్ట్రంలో కొత్తగా మరో 30 లక్షల మందిని



రేషన్‌కు అర్హులుగా గుర్తించబోతున్నట్లు వెల్లడించారు. పేదలకు త్వరలో ఉప్పు, పప్పు, చింతపండు వంటి సరకుల్ని కూడా రేషన్‌దుకాణాల ద్వారా అందిస్తామని చెప్పారు. దొడ్డుబియ్యం స్థానంలో సన్నబియ్యం పంపిణీ వల్ల రాష్ట్రంపై రూ.2,800 కోట్ల అదనపు భారం పడనుంది. ఆ భారాన్ని భరించాలని కేంద్రాన్ని కోరామని అన్నారు. దేశంలోనే పేదలకు సన్నబియ్యం అందిస్తున్న రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని అన్నారు. దేశంలో సన్నబియ్యం పంపిణీ చేస్తున్న తొలి రాష్ట్రంగా తెలంగాణ చరిత్రలో నిలవబోతోందని పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. రాష్ట్రంలో దాదాపు 84 శాతం మంది పేదలకు ఉచితంగా సన్నబియ్యం అందించబోతున్నామని చెప్పారు. ప్రతి లబ్ధిదారుకు 6 కిలోల బియ్యం ఇస్తాం. తెలంగాణ వ్యాప్తంగా ఎక్కడైనా రేషన్ తీసుకోవచ్చని కూడా తెలిపారు. అధికారుల వద్ద ఉన్న జాబితాలో పేరుంటే కార్డులేకపోయినా రేషన్ తీసుకోవచ్చన్నారు. నా సుదీర్ఘ రాజకీయ అనుభవంలో ఇంత మంచి సంక్షేమ పథకాన్ని చూడలేదన్నారు. రేషన్‌కార్డుపై ప్రధాని ఫొటో గురించి ప్రభుత్వం ఇంకా నిర్ణయం తీసుకోలేదని అన్నారు. కొత్తగా జారీచేసే వాటితో కలిపి రాష్ట్రంలో రేషన్‌కార్డుల సంఖ్య కోటికి, లబ్ధిదారులు 3.10 కోట్ల మంది అవుతారని అంచనా వేస్తున్నట్లు వెల్లడించారు. సన్న బియ్యాన్ని రాష్ట్ర అవసరాలకే వాడతాం. ఎఫ్‌సీఐకి ఇవ్వం. దొడ్డు బియ్యం మాత్రమే ఇస్తామని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వివరించారు.

# ధర ఎక్కువైనా వెనక్కి పోవద్దు

(మొదటి తరువాయి)

ఉండాలని, ఈ క్రమంలో అదనపు భూసేకరణకు కొంత అధిక వ్యయమైనా వెనుకాడవద్దని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. రాజధాని నగరంతో పాటు హెచ్ఎండీఏ పరిధిలో హైదరాబాద్ రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో చేపడుతున్న అనుసంధాన రహదారుల నిర్మాణం, విస్తరణపై ఐసీసీసీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా 49 రోడ్ల నిర్మాణం, విస్తరణపై ముఖ్యమంత్రి పలు సూచనలు చేశారు. వివిధ ప్రాంతాల మధ్య అనుసంధానత పెంచడం, ప్రజలు ఎటువంటి అవాంతరాలు లేకుండా రాకపోకలు సాగించేందుకు వీలుగా రహదారుల నిర్మాణం ఉండాలని సీఎం ఆదేశించారు. ఈ క్రమంలో విశాల ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకోవాలని సీఎం అన్నారు. అనుసంధాన రహదారుల నిర్మాణం, ప్రస్తుతం ఉన్న రహదారుల విస్తరణ విషయంలో భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. సమీక్షలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు శ్రీనివాసరాజు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ కార్యదర్శులు వి.శేషాద్రి, చంద్రశేఖర్‌రెడ్డి, సీఎం స్పెషల్ సెక్రటరీ అజిత్ రెడ్డి, హెచ్ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, పురపాలక, పట్టణభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి దానకిశోర్ తదితరులు పాల్గొన్నారు

# హిమాచల్ నుంచి విద్యుత్ కొనుగోళ్లు

(మొదటి తరువాయి)

గ్రీన్ ఎనర్జీ పాలసీ– 2025' ప్రకారం పర్యావరణ పరిరక్షణకు హిమాచల్ ప్రదేశ్‌తో విద్యుత్ ఒప్పందం చేసుకోవడం జరిగిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. విద్యుత్ భద్రతను పెంచుకునే అంశంలో రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్ర భాగస్వామ్యంతో ఆర్థికంగా మేలైనది, స్వచ్ఛమైన విద్యుత్‌ను పొందేందుకు ఈ ఒప్పందం గొప్ప ముందడుగన్నారు. శనివారం ఆయన హిమాచల్ రాజధాని సిమ్లాలో ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి సుఖ్వీందర్ సింగ్ సుఖుతో సమావేశమైన భట్టి.. విద్యుత్ ఒప్పందం కుదుర్చుకున్నారు. థర్మల్ పవర్‌తో పోల్చినప్పుడు జల విద్యుత్ వ్యయం తక్కువగా ఉంటుందని భట్టి అన్నారు. అంతేకాకుండా థర్మల్ పవర్ ఉత్పత్తి ఖర్చు ఏటా పెరుగుతూ ఉండగా.. హైడల్ విద్యుత్ ఉత్పత్తి ఖర్చు క్రమంగా తగ్గుతూ వస్తోందన్నారు. ఎక్కువ జీవనదులు ఉన్న రాష్ట్రం కావడంతో సంవత్సరంలో 9 నుంచి 10 నెలల పాటు నిరంతర హైడల్ పవర్ ఉత్పత్తికి అనువుగా ఉంటుందని అన్నారు. ఇక్కడ విద్యుత్ సరఫరా అధికంగా ఉండడమే ఒప్పందానికి కారణమన్నారు. ఈ ఒప్పందం ద్వారా తెలంగాణ ప్రజలకు తక్కువ ధరకు, పర్యావరణ హితమైన విద్యుత్‌ను అందించేందుకు అవకాశం ఉంటుంది. ఈ ప్రాజెక్టులను తెలంగాణ జెన్‌కో నామినేషన్ విధానంలో చేపడుతుందని భట్టి తెలిపారు. తెలంగాణలో నిరంతర విద్యుత్‌కు అంతరాయం లేకుండా అసవరమైన మేరకు కొనుగోలు చేస్తున్నామని అన్నారు. ప్రజలపై భారం పడకుండా కూడా జాగ్రత్తలు తీసుకున్నామని డిప్యూటి సిఎం భట్టి అన్నారు.

## ఆఫ్‌షోర్ మైనింగ్
# అనుమతులు వద్దు

(మొదటి తరువాయి)

జీవనోపాధి, జీవన విధానంపై ప్రభావం చూపుతుందని రాహుల్ అన్నారు. పర్యావరణ ప్రభావాన్ని అంచనా వేయకుండా ఆఫ్‌షోర్ మైనింగ్‌కు టెండర్లు వేసిన తీరుపై తీర ప్రాంతాల్లోని మత్స్యకారులు తీవ్ర నిరసనలు వ్యక్తం చేస్తున్నారు. అయినప్పటికీ కేంద్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోవడం మత్స్యకారుల ఉపాధిని దెబ్బకొట్టడమే అన్నారు. ఆఫ్ షోర్ మైనింగ్ వల్ల సముద్ర జీవులకు ముప్పు వాటిల్లుతుందన్నారు. పగడపు దిబ్బలకు తీవ్రనష్టం, చేపల నిల్వ కూడా తగ్గుదల వంటి ప్రతికూల ప్రభావాలు ఎదుర్కొవాల్సిఉంటు–ందని అధ్యయనాలు చెబుతున్నాయన్నారు రాహుల్. ఈ క్రమంలో 13 ఆఫ్ షోర్ బ్లాకులకు లైసెన్స్ మంజూరుకు గనుల శాఖ టెండర్లు పిలవడం ఏకపక్ష చర్య అని రాహుల్ అన్నారు. దీనిపై మత్స్యకారులనుంచి ఆందోళనలు, నిరసనలు వెల్లువెత్తుతున్నాయి. 13 బ్లాక్‌లలో కొల్లాం తీరంలో మైనింగ్ నిర్మాణ ఇసుక కోసం మూడు బ్లాక్‌లు చేపల పెంపకం, ఆవాసాలు ఉన్నాయి. గ్రేట్ నికోబార్ దీవుల తీరంలో పాలీమెటాలిక్ నోడ్యూల్స్ కోసం మూడు బ్లాక్‌లు సముద్ర జీవవైవిధ్య హాట్‌స్పాట్ లుగా ఉన్నాయి. ఆ ప్రాంత ప్రజలతో ఎలాంటి సంప్రదింపులు లేకుండానే తీరప్రాంత సమాజంపై దీర్ఘకాలిక సామాజిక ,ఆర్థిక ప్రభావాన్ని అంచనా వేయకుండానే –టె–ండర్లు పిలిచారు. దీనిని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు లోక్ సభా ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ.

## బీసీ రిజర్వేషన్‌పై బీజేపీ
# చిత్తశుద్ధిని చాటుకోవాలి

(మొదటి తరువాయి)

మాజీ సీఎం కేసీఆర్ నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వేలో బీసీల జనాభా 52 శాతం అని తేలిందని ఎమ్మెల్సీ కవిత గుర్తుచేశారు. కాంగ్రెస్ చేసిన కుల సర్వే ద్వారా బీసీల జనాభా తగ్గించి.. ఓసీల జనాభాను పెంచారని ఎమ్మెల్సీ కవిత మండిపడ్డారు. గ్రామాల వారీగా కులాల వారీగా ప్రభుత్వం జనాభా లెక్కలు బయటపెట్టాలని డిమాండ్ చేశారు. డెడికేటెడ్ కమిషన్ నివేదికను ఎందుకు బయటపెట్టడం లేదని ప్రశ్నించారు. ఎంబీసీ కులాలకు మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందని అన్నారు. ఇంత వరకు ఎంబీసీ మంత్రిత్వ శాఖ ఎందుకు ఏర్పాటు చేయలేదని నిలదీశారు. కామారెడ్డి డిక్లరేషన్‌లో కేవలం రాజకీయ రిజర్వేషన్లు పెంచుతామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని తెలిపారు. కానీ తమ పోరాటం వల్ల విద్యా, ఉద్యోగ రంగాల్లో కూడా ప్రభుత్వం బీసీలకు రిజర్వేషన్లను పెంచుతూ చట్టాలు చేసిందని ఎమ్మెల్సీ కవిత గుర్తుచేశారు. పదేళ్ల బీఆర్ఎస్ పార్టీ హయాంలో బీసీలకు లక్షా 55 వేల కోట్లకు పైగా ఖర్చు చేశామని ఎమ్మెల్సీ కవిత చెప్పారు. కులవృత్తులను బలోపేతం చేస్తుంటే కొంత మంది ఎగతాళి చేశారని అన్నారు. కానీ గత 15 నెలలుగా కులవృత్తులు ఏ విధంగా కుదేలయ్యాయో చూస్తున్నామని చెప్పారు.

# ప్రజల గుండెల్లో చిరస్మరణీయంగా ఎన్టీఆర్

**గణపురం, మార్చి 29(తరంగాలు):**
తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఈరోజు గణపురం మండల కేంద్రంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి, పార్టీ జెండా ఆవిష్కరించి, పండ్లు పంపిణీ చేయడం జరిగింది . ఈ సందర్భంగా అధ్యక్షులు రాజ్ పురోహిత్ గణేష్ మాట్లాడుతూ "సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు"అనే నినాదంతో 29 మార్చి 1982 తెలుగుదేశం పార్టీ ని అప్పటి ఉమ్మడి రాష్ట్రం లోని తెలంగాణ గడ్డపై హైదరాబాదు నడిబొడ్డున ఎన్టీఆర్ స్థాపించారు. చైతన్య రథం పై సుడిగాలి పర్యటన చేసి తొమ్మిది నెలల్లోనే పార్టీ నీ అధికారంలోకి తెచ్చారు. తెలుగుదేశం పార్టీ సంస్కరణల వల్లే తెలంగాణలో స్వేచ్ఛ స్వతంత్రాలు వచ్చాయని, పటేల్, పట్వారి వ్యవస్థ నిర్మూలన జరిగిందని, తెలంగాణలో బడుగు బలహీన వర్గాలకు స్వేచ్ఛ మాండలిక వ్యవస్థ ద్వారా ప్రజల వద్దకే పాలన,



స్థానిక సంస్థలు ఎన్నికలు, బలహీన వర్గాలకు రిజర్వేషన్లు, ఎస్సీ ,ఎస్టీ, ముస్లిం మైనార్టీల సంక్షేమనానికి ఎన్నో విన్నూత్న పథకాలు తీసుకొచ్చారు. అలాగే ఆడబిడ్డలకు ఆస్తిలో సమాన హక్కు ,మహిళా సాధికారతకు కృషి, మహిళల కోసం ప్రత్యేకంగా రిజర్వేషన్ కల్పించి రాజకీయంగా, సామాజికంగా ప్రోత్సహించారు. డ్వాక్రా గ్రూపులు ,సంఘాలు స్వయం సహాయక కేంద్రాలను ఏర్పాటు చేసి మహిళలకు ఆర్థికంగా ఎదగడానికి కృషి చేశారన్నారు ,పేద ప్రజలకు రేషన్ కార్డులు, ఇళ్ల స్థలాలు , పెన్షన్, ఆదరణ లాంటి సంక్షేమ పథకాలన్నీ తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం ద్వారా వచ్చినవేనని ఈ సందర్భంగా గుర్తుచేశారు. పేద ప్రజలకు రెండు రూపాయలకె కిలో బియ్యం పథకాన్ని ప్రవేశపెట్టిన ఘనత ఒక్క ఎన్టీఆర్ కె దక్కుతుందని చెప్పారు.

## ఉగాది

లేతమామిడి పూతను ముద్దాడి
మధుర గీతాన్ని ఆలపించే గండు కోయిలమ్మలకు
పట్టు పరికిణిలో మెరిసే బుట్ట బొమ్మలకు
పంచాంగ శ్రవణం పఠించే పంతులయ్యలకు
ఉగాది శుభాకాంక్షలు

ముంగిట్లో ముత్యాల ముగ్గులకు
పందిట్లో పచ్చని తోరణాలకు
లోగిలిలో సంతోషాలకు
కళ్ళలో ఆనందాన్ని నింపే పల్లెటూళ్ళకు
ఉగాది శుభాకాంక్షలు

నూతన శకమునకు పునాదివేసి
ఏక చక్రముగా ఏలిన శాలివాహనులకు
వేదాలను రక్షించిన శ్రీహరికి
సృష్టి ఆరంభించిన సృష్టికర్త కు
ఉగాది శుభాకాంక్షలు

వసంత తొలి మాసానికి
శుభ అశుభ ఫలితాలకు
రాజ్య పూజ్య అవమానాలకు
విశ్వంలో నక్షత్ర గమన ఆదికి
ఉగాది శుభాకాంక్షలు

వికారి చేదు , శార్వరి కారం,
ప్లవ వగరు, శుభకృతు తీపి,
శోభకృతు పులుపు, క్రోధిలవణం.
షడ్రుచుల కలయికతో
విశ్వ జగత్తుకు సంపదల అందించే
"విశ్వావసు "కు యుగాది నూతన సంవత్సర శుభాకాంక్షలు.

వంశీ గజవెల్లి
కవి ,రచయిత.
9963678297.



## జీళ్ళచెరువులో చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎంపీవో..



**పాలేరు ఆర్సీ. 29మార్చి(తరంగాలు).**
పాలేరు నియోజకవర్గంకూసుమంచి మండలంలోని జీళ్ళచెరువు గ్రామంలో పంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని కూసుమంచి మండల పంచాయతీ అధికారి రామచంద్రయ్య ప్రారంభించారు. ఎండల తీవ్రత అధికంగా ఉన్న నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రతి పంచాయతీలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ముజ్మిలిఖాన్ ఆదేశించారు. ఆదేశాల మేరకు జీళ్ళచెరువు పంచాయతీ లో గ్రామ కార్యదర్శి రాజేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎంపీవో రామచంద్రయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండల తీవ్రత అధికంగా ఉందని, ప్రజలకు తాగునీటిని అందించాలనే ఆలోచనతో చలివేంద్రాలను ప్రతి పంచాయతీలో ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ప్రజలకు సరిపడే విధంగా కుండల్లో ప్రతి రోజు తాగునీటి ఏర్పాటు చేయాలని సూచించారు. శుభ్రంగా ఉంచుకోవాలని కార్యదర్శికి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో అప్పారావు, పంచాయతీ కార్యదర్శి రాజేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పెంద్ర అంజయ్య, కొండా శ్రీనివాస్ రావు, కాసాని వెంకన్న, కత్తి శ్యామ్, బాలబోయిన గోపి, రాంగోపాల్, సిబ్బంది గోపి రమేష్, నాగయ్య, సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఎదురెదురుగా వస్తున్న రెండు లారీలు ఢీ. డ్రైవర్ మృతి



**పాలేరు ఆర్సీ 29మార్చి తరంగాలు).**



తిరుమలాయపాలెం మండలం పిండిప్రోలు గ్రామ సమీపంలో శుక్రవారం రాత్రి 9గంటల సమీపంలో, పాపాయిగూడెం క్రాస్ రోడ్ వద్ద వరంగల్ నుండి ఖమ్మం వైపు మట్టి లోడుతో వెళ్తున్న లారీని, ఖమ్మం నుండి వరంగల్ వైపు ఎదురుగా ఇనుపలోడ్ తో వెళ్తున్న లారీ ముందు వున్న వాహనాన్ని ఓవర్ టెక్ చేయబోయి ఎదురుగా వస్తున్న లారీని ఢీకోనగా డ్రైవర్ కు బలమైన గాయాలతో పాటు కుడి మోకాలు తెగిపోవడంతో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ట్రాఫిక్ క్లియర్ చేసి స్థానికుల సహాయంతో వెంటనే 108 లో చికిత్స కొరకు ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా డాక్టర్ పరీక్షించి 10:45 గం" లకు చనిపోయినాడని ధ్రువీకరించడం జరిగింది. చనిపోయిన డ్రైవర్ నంద్యాల జిల్లా, బేతంచెర్ల మండలం తహసీల్ పేట కు చెందిన బొటిక రామ్మూర్తి అని తెలుసుకొని వారి బంధువులకు సమాచారం అందించి డెడ్ బాడీని పోస్టుమార్టం నిమిత్తం మార్చురికి తరలించి .కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్న స్థానిక ఎస్సై కూచిపూడి జగదీశ్.

## కొండాపూర్ ఉమ్మడి గ్రామపంచాయతీలో సహకార గోదాం నిర్మించాలి

### ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేసిన రైతులు



**గణపురం మార్చి 29(తరంగాలు):**
మండలం లోని కొండాపూర్ ఉమ్మడి గ్రామపంచాయతీ పరిధిలో గణపురం సహకార సంఘం ఆధ్వర్యంలో రైతుల అవసరాల దృష్ట్యా గోదాం నిర్మించాలని శనివారం గణపురం మండల కేంద్రానికి వచ్చిన భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుకు పలువురు రైతులు వినతిపత్రం అందజేశారు. రైతుల వినతికి స్పందించిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రభుత్వ భూమిని గుర్తించాలని తహసిల్దార్ మధురకవి సత్యనారాయణ స్వామి ని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఎర్రబెల్లి రామేశ్వరరావు మాజీ పిఎసిఎస్ వైస్ చైర్మన్ కందుకూరి బ్రహ్మాచారి మాజీ నీటి సంఘం డైరెక్టర్ గొట్టేముక్కుల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాస్ దరఖాస్తుల గడువు పెంచాలి

### బిఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్

**ఆలేరు ఆర్సీ, మార్చి29(తరంగాలు):**



తెలంగాణలో నిరుద్యోగ యువత కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమం రాజీవ్ యువ వికాస్ దరఖాస్తుల గడువును పొడిగించాలని యాదాద్రి భువనగిరి జిల్లా బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు, ఆర్ ఎస్ కె ఫౌండేషన్ అధినేత డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాబోయే మూడు రోజులు ప్రభుత్వం సెలవు దినములు కావడంతో కొంతమంది అర్హులైన వారికి సరైన సర్టిఫికెట్స్ కులం, ఆదాయ ధ్రువీకరణ పత్రముల కొరకు అర్జీలు చేసుకొని ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం చొరవ చూపి అప్లికేషన్స్ అందరు చేసుకొనేలా సమయం పెంచాలని ప్రభుత్వాన్ని కోరారు.

## జడల యశిల్ గౌడ్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేత




**ఆలేరు ఆర్సీ,మార్చి29(తరంగాలు):**
యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం తుక్కాపూర్ గ్రామానికి చెందిన కోళ్ల క్రాంతి గౌడ్ ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడడం జరిగింది. విషయం తెలిసిన వెంటనే తక్షణమే స్పందిస్తూ వైద్య ఖర్చులకోసం జె వై జి ఫౌండేషన్ అధినేత, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు జడల యశీల్ గౌడ్ వారి కుటుంబానికి 10వేలు ఆర్థిక సహాయం అందించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నోముల మహేందర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి నల్లమాస సత్యనారాయణ, బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు ఎదునూరి వెంకయ్య, రాచకొండ పాండు, మద్రి మల్లారెడ్డి,యువజన నాయకులు రాసాల లింగస్వామి యాదవ్, రసాల శరత్ ,మాకోలు భాను, రాళ్ల బండి నరేష్ చారి, తదితరులు పాల్గొన్నారు.

## ఉజ్వల భవిష్యత్తుకు ఈ ఉగాది తోడ్పడాలి

### ఉగాది శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే నాగరాజు

**వర్దన్నపేట ప్రతినిధి,29మార్చి, తరంగాలు:**



తెలంగాణ రాష్ట్ర, వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజలందరికీ విశ్వావసు నామ సంవత్సర ఉగాధి పర్వదినం సందర్భంగా వర్ధన్నపేట శాసనసభ్యులు, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఉగాది పండుగ ప్రజలందరికీ సకల శుభాలను పంచాలన్నారు.ప్రజల జీవితాల్లో సుఖ శాంతులు తేవాలని,కష్టాలు,నష్టాలు తొలగి ఆనందమయ జీవితాలకు ఈ పండుగ నాంధి కావాలని ఆకాంక్షించారు.షడ్రుచుల సమ్మేళనంతో ప్రారంభమయ్యే ఉగాది తెలుగు లోగిళ్లలో నూతన సంవత్సర శోభను తెస్తూ,కొత్త లక్ష్యాలకు,కొత్త ఆలోచనలకు,ప్రతి ఒక్కరి ఉజ్వల భవిష్యత్తుకు, తద్వారా రాష్ట్ర సమగ్రాభివృద్ధికి దోహదపడాలన్నారు.ఇందిరమ్మ రాజ్యంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న 6 గ్యారంటీల వల్ల లబ్ధి పొందుతున్న ప్రజల జీవితాల్లో ఆనందాలు నిండాలన్నారు.ఈ శ్రీ విశ్వావసు నామ సంవత్సరంలో ఇంటింటా ఆయురారోగ్యాలు, సిరిసంపదలు,ఆనందాలు నిండాలని అభిలాషించారు.ఈ'శ్రీ విశ్వావసు నామ సంవత్సరంలో సమృద్ధిగా వర్షాలు కురువాలని, పంటలు బాగా పండాలని,రైతులు బాగుండాలని, సకల వృత్తుల వారు ఆనందంగా ఉండాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఖాళీగా ఉన్న ఉద్యోగాలను దశల వారీగా భర్తీ చేయడానికి నోటిఫికేషన్ విడుదల చేస్తున్నందున నిరుద్యోగులకు ఈ ఏడాది ఉద్యోగ నామ సంవత్సరం కావాలని ఎమ్మెల్యే నాగరాజు కోరుకున్నారు.

## చట్టంను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు

### నల్లబెల్లి ఎస్ ఐ గోవర్ధన్

**నల్లబెల్లి/మార్చి 29 తరంగాలు:**




వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం పోలీస్ ల గురించి ఎవరో గుర్తుతెలియని వ్యక్తి అతనికి చెందిన(కామన్ మాన్) ఆర్86322 అనే ట్విట్టర్ అకౌంట్ ద్వారా ఉద్దేశయపూర్వకంగా నల్లబెల్లి పోలీసులు అందరు దొంగలు అంటూ సోషల్ మీడియాలో పోస్ట్ లు పెట్టి అసత్య ప్రచారం చేస్తూ ఎలాంటి ఆధారాలు లేకుండా నల్లబెల్లి పోలీస్ పేరును సమాజంలో కించపరుస్తూన్నా అట్టి వ్యక్తి పై కేసు నమోదు చేయటం జరిగింది, అట్టి వ్యక్తిని దర్యాప్తు అనంతరం అరెస్ట్ చేయటం జరుగుతుంది. అదేవిదంగా ఎవరైనా వ్యక్తులు చట్టాన్ని ఉల్లంగించి, ఉద్దేశ్యపూర్వకంగా ప్రజలను, రాజకీయ పార్టీలను భయభ్రాంతులకు గురిచేయటం, వ్యక్తులను అధికారులను, రాజకీయానేతలను కించపరిచేటట్లు ఎలాంటి ఆధారాలు లేకుండా సోషల్ మీడియాలో పోస్ట్ లు చేసినట్లయితే వారిపైన చట్టప్రకారం చర్యలు తీసుకోబడుతాయి అని నల్లబెల్లి ఎస్ ఐ గోవర్ధన్ తెలిపారు




# ప్రజలందరికీ ఉగాది పండుగ శుభాకాంక్షలు

## రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర



**వరంగల్ ప్రతినిధి,29మార్చి, తరంగాలు:** బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్,రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ఉగాది పర్వదినం సందర్భంగా తెలుగు వారందరికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు .శ్రీక్రోధి నామ సంవత్సరానికి వీడ్కోలు చెబుతూ శ్రీవిశ్వావసు నామ తెలుగు సంవత్సరానికి హృదయపూర్వక స్వాగతం పలుకుతూ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ప్రజలు, దేశవిదేశాలలో నివసిస్తున్న, స్థిరపడిన తెలుగు వారందరికి ఎంపీ రవిచంద్ర శుభాకాంక్షలు చెప్పారు. చంద్రమాస పంచాగం ప్రకారం మొదటినెల చైత్రశుద్ధ పాడ్యమి నాడు వసంత రుతువు ప్రారంభాన ఉగాది పర్వదినాన్ని జరుపుకుంటామని ఎంపీ రవిచంద్ర ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఈ రోజున షడ్రుచులు పులుపు,చేదు, తీపి,కారం ,ఉప్పు,ఒగరుతో కూడిన పచ్చడిని సేవిస్తూ ఆస్వాదించి ఆనందిస్తామన్నారు. తెలుగు సంవత్సరం ఆరంభం రోజున ఆరు రుచులతో కూడిన పచ్చడిని సేవించడం ఆరోగ్యానికి ఒక వరం లాంటిదని ఎంపీ వద్దిరాజు చెప్పారు.ఈ పర్వదినాన కుటుంబ సభ్యులతో కలిసి భక్తిప్రపత్తులతో ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు,పంచాగ శ్రవణం,కవి సమ్మేళనాలలో పాల్గొనడం వల్ల శుభం కలుగుతుందన్నారు.శ్రీవిశ్వావసు నామ సంవత్సరంలో తెలుగు వారందరికి మరిన్ని శుభాలు కలుగాలని ఎంపీ వద్దిరాజు భగవంతున్ని ప్రార్థించారు.

# అన్నీ దానలకన్నా అన్నదానం మిన్నా




**జఫర్గడ్ ప్రతినిధి, మార్చ్ 29,(తరంగాలు):** సమాజంలోఅన్ని దానాలలో కెల్లా అన్నదానం ముఖ్యమైందని ఆర్యవైశ్య మహాసభ జనగాం జిల్లాఅధ్యక్షులు గంగిశెట్టి ప్రమోద్ కుమార్ అన్నారు.జఫర్ గడ్ మండల ఆర్యవైశ్య సంఘం నేతృత్వంలో శనివారం తిథి భోజనాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ప్రమోద్ కుమార్ మాట్లాడుచూ సేవా కార్యక్రమాల్లో ఆర్యవైశ్యులు ముందుండడం హర్షణీయమైన విషయమన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గన్నునర్సింహులు ,కోశాధికారిబిక్షపతి, మండలశాఖ అధ్యక్షులు అంచూరి యుగంధర్ ,ప్రధాన కార్యదర్శి దాంశెట్టి సోమన్న, కోశాధికారిఇమ్మడి అశోక్ , గందెసోమన్న, బోనగిరి నాగరాజు బోనగిరి శ్రవణ్ కుమార్ , రేవూరి శ్రీనివాస్ ,బెలిదె హరిశంకర్ ,గందె సీతారాములు,దాంశెట్టి రామయ్య,సంతోష్ , సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

# మాదిగ రాజకీయ ఐక్యవేదిక ఆధ్వర్యంలో పద్మశ్రీ మందకృష్ణ మాదిగకి సన్మానం



**జఫర్గడ్ ప్రతినిధి, మార్చ్ 29,(తరంగాలు):** మాదిగ జాతి అధినేత ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ 30 ఏళ్లుగా చేస్తున్న వర్గీకరణ పోరాటం చట్టరూపం దాల్చి విజయం సాధించిన సందర్భంలోమందకృష్ణ మాదిగ చేసిన సామాజిక పోరాటాలను కేంద్ర ప్రభుత్వం గుర్తించి ఇటీవల పద్మశ్రీ అవార్డును కృష్ణ మాదిగకి ప్రకటించిన సందర్భంలో ఏప్రిల్ 12 వ తారీఖున స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గ కేంద్రంలో భారీ సన్మాన సభను ఏర్పాటు చేస్తున్నారు.ఆ సన్మాన సభ విజయవంతనికై జఫర్గడ్ మండల కేంద్రంలో మాజీ ఎంపీపీ గాదెపాక అయోధ్య అధ్యక్షతన అన్ని పార్టీల మాదిగ, రాజకీయనేతలు, యువకులు,నియోజకవర్గ ఐక్యవేదిక నాయకులు ఎంఆర్పిఎస్ శ్రేణులు కలిసి సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశంలో మాజీ జెడ్పి స్టాండింగ్ కమిటీ చైర్మన్ మారపాక రవి మాట్లాడుతూ ఈనెల 12న జరగబోయే సన్మాన సభకు జఫర్గడ్ లోని అన్ని గ్రామాల నుంచి మాదిగలు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా అన్ని రాజకీయపార్టీలకు అతీతంగా అన్ని వర్గాలకు అతీతంగా మాదిగ రాజకీయ నాయకులు సన్మాన సభ విజయవంతానికి కృషి చేయాలని సభ విజయవంతానికి పనుల్లో నిమగ్నమై ఉండాలని చర్చించుకున్నారు. ఈ కార్యక్రమంలో జఫర్గడ్ మాజీ జెడ్పిటిసి కాసర్ల దర్గయ్య, మాజీ ఎంపీపీ గబ్బెట బుచ్చయ్య, మాజీ సర్పంచ్ గాదేపాక చిరంజీవి, మాజీ ఎంపిటిసి రడపాక ఇంద్రయ్య.. మారపల్లి కరుణాకర్, రడపాక డానియల్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు గాదేపాక మహేందర్, ఎమ్మెస్పీ మండల అధ్యక్షుడు ఇల్లందుల రాంబాబు సీనియర్ నాయకులు ఎల్లస్వామి మాదిగ , గంగాధరి రవీందర్ , తాటికాయల హరికృష్ణ, ఇల్లందుల సంపత్,నియోజకవర్గ మాదిగ ఐక్యవేదిక నాయకులు సింగపురం జగన్, మాజీ జెడ్పిటిసి గుర్రం యాదగిరి, ఇల్లందుల సుదర్శన్ మాజీ ఎంపీపీ రాజారపు యాదగిరి, బొడ్డు ప్రభుదాస్, అనంతపురం కమలేష్ మారపల్లి ప్రసాద్, పుట్ట నవీన్, తదితరులు పాల్గొన్నారు.

# బాలల హక్కులు పరిరక్షించడం ప్రతిఒక్కరి బాధ్యత

## -బాలల పరిరక్షణ కమిటీ సమావేశంలో మండల ప్రత్యేకాధికారి శ్రీలత



**పాలేరు ఆర్సీ 29 మార్చి (తరంగాలు).** బాలల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని కూసుమంచి మండల ప్రత్యేకాధికారి శ్రీలత అన్నారు. శనివారం కూసుమంచి మండలం ఎంపీడీవో కార్యాలయం సమావేశ మందిరంలో బాలల పరిరక్షణ విభాగము కౌన్సిలర్ డీ నిరోష .ఆధ్వర్యంలో నిర్వహించిన మండలస్థాయి బాలల పరిరక్షణ కమిటీ సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రత్యేకాధికారి మాట్లాడుతూ బాలల పరిరక్షణ కమిటీ పిల్లలు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యను పరిష్కరించేవిధంగా బాధ్యతగా ఉండాలని సూచించారు. అనంతరం కౌన్సిలర్ నిరోష మాట్లాడుతూ 0నుంచి 18 సంవత్సరాల వయస్సు పిల్లలందరికీ సంబంధించిన విషయాలు అనగా బడిబయట పిల్లలకు, బాలికలకు, బాలకార్మికులకు, బాల్యవివాహములకు, భిక్షాటన, అక్రమ దత్తత తదితర విషయాల గురించి తెలియజేయాలని సూచించారు. అనంతరం ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ గ్రామస్థాయిలో కూడా ఈ కమిటీలు ఏర్పాటు చేసి పిల్లలకు అవగాహన కల్పించాలని కోరారు. అనంతరం ఏసీడీపీవో ఉదయశ్రీ మాట్లాడుతూ బాల్యవివాహాల నివారణకు ప్రతి గ్రామంలో అవగాహన నిర్వహిస్తున్నామని తెలిపారు. బాలలపై జరుగుతున్న అఘాయిత్యాలపట్ల ఎప్పటికప్పుడు వాకబు చేస్తూ బాధ్యులను చట్టానికి అప్పజెప్పి, బాలలకు న్యాయం జరిగేవిధంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి శ్రీలత, ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి, తహసీల్దార్ కరుణ శ్రీ, ఎస్సై నాగరాజు, సీడీపీవో ఉదయశ్రీ, మండల వ్యవసాయాధికారిణి రామడుగు వాణి, మండల మెడికల్ ఆఫీసర్ కిషోర్ కుమార్, ఎంపీవో రాంచందర్ రావు, ఏపీఎం తిరుమలరావు, కౌన్సిలర్ నిరోష, ఐసిడిఎస్ సూపర్వైజర్ పుష్ప, బాల, బాలికలు తదితరులు పాల్గొన్నారు.

## అమావాస్య పర్వదినం సందర్భంగా గ్రామ దేవతలకు పూజలు



**గణపురం, మార్చి 29(తరంగాలు):** కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో శనివారం అమావాస్య పర్వదినాన్ని పురస్కరించుకొని గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతినెల గ్రామదేవతలకు నిర్వహించే పూజా కార్యక్రమాల్లో భాగంగా గ్రామ దేవతలకు పంచామృతాలతో అభిషేకం పట్టు వస్త్రాలతో ప్రత్యేకంగా అలంకరించారు. పూజా కార్యక్రమాలను ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు నిర్వహించారు.



## ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకి మున్సిపాలిటీ సిబ్బంది సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రం అందచేత




**ఆలేరు ఆర్సీ, మార్చి29(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీ సిబ్బంది శనివారం రోజున తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్యని యాదగిరిగుట్టలోని తన నివాసంలో మాజీ ఒకటో వార్డు కౌన్సిలర్ చింతలఫణి సునీత శ్రీనివాస్ రెడ్డి సహకారంతో కలిసి తమకు ప్రభుత్వం పెంచిన నెలకు వెయ్యి రూపాయలు దాదాపు 13 నెలలకు సంబంధించి పెండింగ్ లో ఉన్నాయని వాటిని ఇప్పించటానికి కృషిచేయాలని ఎమ్మెల్యేకి విన్నవించుకోవడం జరిగినది. అలాగే తమ మిగతా సమస్యలను కూడా చెప్పుకొని పరిష్కరించాలని కోరడం జరిగినది. ఈ కార్యక్రమంలో జి. వెంకటయ్య, కె పెద్ద రమేష్, సిహెచ్. యాదగిరి, ఏ.మల్లేష్, కే. జయమ్మ, కే బాలమ్మ,జే. పద్మ, కె. యాతేలమ్మ, కే రాజయ్య,తదితర సిబ్బంది కలిసినవారిలో ఉన్నారు.






# బీసీ బడ్జెట్ సవరించాలి రూ:25 వేల కోట్లకు పెంచాలి

**-కామారెడ్డి బీసీ డిక్లరేషన్ వృత్తిదారులకు ఇచ్చిన హామీలు అమలుకై రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం**

**-రాష్ట్ర కో-కన్వీనర్ పైళ్ళ ఆశయ్య**

**ఆలేరు ఆర్సీ, మార్చి29(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలో జిల్లా తెలంగాణ చేతి వృత్తి దారుల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో దుంపల మల్లారెడ్డి ట్రస్టు భవనంలో బోలగాని జయరాములు అధ్యక్షతన జరిగిన బీసీ బడ్జెట్ సవరించాలని రూ:25 వేల కోట్లకు పెంచాలని, ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా చేతి వృత్తుదారులకు ఇచ్చిన హామీని అమలు చేయాలని రౌండ్ టేబుల్ సమావేశం శనివారం రోజున నిర్వహించారు .ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన తెలంగాణ చేతి వృత్తి దారుల సమన్వయ కమిటీ రాష్ట్ర కో-కన్వీనర్ పైళ్ళ ఆశయ్య మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో పొందుపరిచిన హామీలను అధికారంలోకి వచ్చి ఆరు నెలల లోపే అమలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ ప్రకటించిందని అధికారం వచ్చి ఏడాది పూర్తయినా కూడా ఏ ఒక్క హామీ అమలు చేయకుండా వెనకబడిన తరగతుల సంక్షేమన్ని గాలికి వదిలివేసిందని ఆశయ్య విమర్శించారు. ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్లో బీసీ సంక్షేమానికి రూ:11,405కోట్లు మాత్రమే కేటాయించారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ప్రకారం



ప్రతి సంవత్సరం 20వేల కోట్లు కేటాయిస్తామని ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేయడానికి వెంటనే బీసీ బడ్జెట్ సవరించి బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. వివిధ ఫెడరేషన్లు సుమారు 20 పైగా ఏర్పాటు అయినటువంటి వాటికి పాలకవర్గాలులేక ఫెడరేషన్లు అన్ని కూడా నిర్లక్ష్యంగా ఉన్నాయని బీసీ, ఎంబీసీ కార్పొరేషన్లకు దరఖాస్తు చేసినటువంటి వారందరికీ రూ:10 లక్షల వరకు వ్యక్తిగత రుణాలు అందిస్తామని ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేయాలని, వివిధ సొసైటీలకు రుణాలు 30 లక్షల వరకు అందించాలని, గీత,చేనేత కార్మికులకు ఇతర వృత్తి దారులందరికీ పెన్షన్లు పెంచుతామని ప్రభుత్వ విచ్చిన హామీని మరియు గీత కార్మికులకు సొసైటీలకు ఐదు 5ఎకరాల స్థలం, రెండో విడత గొర్రెల పంపిణీ, చేనేత రజక,క్షౌర, మత్స్యకారులకు ఇతర వివిధ వృత్తిదారులకు, సంచార జాతులు సంక్షేమానికి ప్రభుత్వ వచ్చిన హామీలను అమలు చేయాలని రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమించాలిని ఆశయ్య పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చేతి వృత్తిదారుల జిల్లా కన్వీనర్ బొలగాని జయరాములు, మాజీ జిల్లా కన్వీనర్ మాటూరి బాలరాజు, గొర్ల మేకల సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దయ్యాల నరసింహ, మద్దెపురం రాజు, రజక వృత్తిదారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్డెబోయిన వెంకటేష్ , క్షౌర వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ప్రసాదం విష్ణు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెన్నారం మల్లేశం, మత్స్య కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ పోతర బోయిన సత్యనారాయణ ,వృత్తి సంఘాల నాయకులు దూపటివెంకటేష్, గాజుల ఆంజనేయులు, ముదిగొండ కృష్ణ,అంతటి అశోక్, అవనిగంటి స్వామి, వడ్డేమాన్ రవి ,కట్ట మల్లేశం, ఎల్లంల సత్యనారాయణ, పాండాల మైసయ్య, పాక జహంగీర్ , ఎరుకల బిక్షపతి, సిరికొండ దేవదాస్ ,మచ్చ భాస్కర్ , మధ్యపురం బాల నరసింహ, కొక్కొండ లింగయ్య, గడ్డమీది సోములు. వడ్లకొండ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## క్రైస్తవ బంధువులకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



**ఆలేరు ఆర్సీ, మార్చి29(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మున్సిపాలిటీ పరిధిలోని యాదగిరిపల్లిలో 2వ వార్డులో గతంలో క్రైస్తవ బంధువులకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య. యాదగిరిపల్లిలో నిర్మాణంలో ఉన్న చర్చి పనులకు గాను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సహకారంతో భవనం సంపూర్ణ నిర్మాణం కోసం 5 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగింది. చర్చి పనులకు గాను 5 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేసినందుకు గాను క్రైస్తవ సోదరులు బీర్ల ఐలయ్యకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసి శాలువాతో చిరు సన్మానం చెయ్యడమైంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో సీసా కృష్ణగౌడ్, బరిగే రామ్ చందర్,బూడిద మధు, నతేనెల్ ఫాస్టార్ తిమ్మతి, సిరిపాటి భిక్షపతి, సిరిపాటి చంద్రయ్య, మోతె పోశయ్య, తూర్పాటి దశరథ, తూర్పాటి చంద్రయ్య, మోతె కిట్టప్ప, మోతె స్వామి, ఎదురుగాట్ల శంకరయ్య, రేపాని మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

తరంగాలు
Tharangalu Daily News Paper
RNI . TELTEL / 2022 / 83463

# రాజీవ్ యువ వికాసం గడువు పొడిగించాలి

**-రెవల్యూషనరీ సోషలిస్ట్ పార్టీ జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్**




**పర్వతగిరి,(మార్చి 29) తరంగాలు:** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకం ఏప్రిల్ 5వ తేదీన ముగుస్తుందని, ఆ గడువును మరో 15 రోజులు పొడిగించాలని రెవల్యూషనరీ సోషలిస్ట్ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు వరంగల్ జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాస పథకానికి యువతీ యువకులు ఆన్ లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని ప్రభుత్వము ప్రకటించడంతో,దరఖాస్తుదారులు కులము,ఆదాయం, నివాసము సర్టిఫికెట్ల కోసం మీసేవ కేంద్రాలలో దరఖాస్తులు చేసుకుంటున్నారని, వారికి మీసేవ కేంద్రాల నిర్వాహకులు సకాలంలో సర్టిఫికెట్ లు అందించకుండా కాలయాపన చేయడంతో రాజీవ్ యువ వికాస పథకానికి దరఖాస్తులు చేసుకునే వారు గందరగోళానికి గురవుతున్నారనీ, ప్రభుత్వము పథకాన్ని ప్రకటించినప్పటి నుండి సంబంధించిన సర్టిఫికెట్ల కోసం మీసేవ కేంద్రాలు, తహసిల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతూ సకాలంలో సర్టిఫికెట్లు అందక నానా హైరానా పడుతున్నారని అన్నారు. మీసేవ కేంద్రాల నిర్వహకులు,తహసిల్దార్ కార్యాలయం అధికారుల నిర్లక్ష్యం ఇందుకు ప్రధాన కారణమని, దరఖాస్తుదారులు ఇబ్బందులకు గురవుతున్నారనీ ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఇట్టి విషయంపై జోక్యం చేసుకొని మీసేవ కేంద్రాల పై సరైన పర్యవేక్షణ చేసి, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడవలసిన బాధ్యత అధికారులపై ఉందని ఆయన గుర్తు చేశారు. రాజీవ్ యువ వికాస పథకానికి సంబంధించిన సర్టిఫికెట్లు సకాలంలో అందే అవకాశం లేనందున రాష్ట్ర ప్రభుత్వం మానవీయకోణంతో రాజీవ్ యువ వికాస పథకం గడువు పొడిగించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## సరస్వతీ విద్యాలయం పాఠశాలలో ఘనంగా ఉగాది వేడుకలు





**ఆలేరు ఆర్సీ, మార్చి29(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం శనివారం రోజున సరస్వతీ విద్యాలయం పాఠశాలలో ఉగాది ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా పాఠశాల కరస్పాండెంట్ తౌర్ర విష్ణు మాట్లాడుతూ తీపి చేదూ కలిపిందే జీవితం , కష్టం సుఖం కలిసిందే జీవితం. ఆ జీవితంలో ఆనందోత్సవాలను పూయించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూన్నాని తెలిపారు. అలాగే పాఠశాల ప్రిన్సిపల్ పంజాల నర్సయ్య విద్యార్థులకి ఉగాది పండగ యొక్క విశిష్టత ను తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపల్ ఐలయ్య, మరియు ఉపాధ్యాయులు చెరుకు విష్ణు, సుధాకర్ , యాసిన్ , లలిత, సంతోష, మహేశ్వరి, సంధ్య ,మాధవి,శైలజ, కృష్ణవేణి,గంగా,ఉపేంద్ర,లక్ష్మి,మానస,విద్యార్థులు పాల్గొన్నారు.

## భువనగిరి లో టీడీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**ఆలేరు ఆర్సీ, మార్చి29(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలో శనివారం రోజున తెలుగు దేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు పట్టణ అధ్యక్షులు బచ్చు శ్రీనివాస్ గుప్త ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్వర్గీయ నందమూరి తారక రామారావు చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ బిసి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దూసరి చంద్ర శేఖర్ గౌడ్, రాష్ట్ర రైతు కార్యదర్శి ఎలిమినేటి సుధాకర్ రెడ్డి,పార్లమెంట్ కమిటీ కారదర్శి మాటూరి శ్రీనివాస్,రైతు కార్యదర్శి నాయిని విద్యాసాగర్, విద్యార్ధి అధ్యక్షులు ఆరేపల్లి రాము, పట్టణ కమిటీ కారదర్శి సిరికొండ సైదులు, ఉపాధ్యక్షులు మాటూరి ఆంజనేయులు, మండల పార్టీ కార్యదర్శి ఏనబోయిన కనకయ్య,సీనియర్ నాయకులు మార్క్, బండి కృష్ణ, ఇటుకల స్వామి, నాగ మల్లయ్య, దశరథ, సత్తి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ కళాకారులకు ఉద్యోగాలు కల్పించాలి



**తరంగాలు వరంగల్ /సంగెం** తెలంగాణ ఉద్యమ నిరుద్యోగ కళాకారుల విషయమై అసెంబ్లీలో లేవనెత్తిన సిరిపూర్ కాకాజీ నగర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు అన్నకు, మెదక్ జిల్లా సిరి సుభాష్ అన్న కి ప్రత్యేక కళాభివందనాలు .. గత ప్రభుత్వంలో 10 సంవత్సరాల నుండి తెలంగాణ ఉద్యమంలో పోరాటం చేస్తూ ఉన్నాం. గత ప్రభుత్వంలో మాకు ఉద్యోగాలు రాలేదు కాబట్టి ఈ ప్రభుత్వంలోనైనా మాకు ఉద్యోగాలు కల్పించాలని కోరుతూ ఆనాడు పిసిసి అధ్యక్షులుగా ఉన్న రేవంత్ అన్నను కలవడం జరిగింది అయితే కాంగ్రెస్ పాలన వస్తే మూడు నెలల్లో 1000 మందికి ఉద్యోగాలు కల్పిస్తాం అన్నమాట సత్యం ఇప్పటివరకు నిరుద్యోగ కళాకారుల గురించి కనీసం ఒక మాట చెప్పిన దాఖలు లేవు కాబట్టి మా కోసం ప్రభుత్వం ఆలోచించి కళాకారులకు ఉద్యోగాలు కల్పించాలని కోరుతున్నా ము వరంగల్ జిల్లా నుండి మహిళ కళాకారుని పరకాల రమా హనుమకొండ అధ్యక్షులు పాలాటి రాజు చిన్నపిల్ల ప్రభాకర్ ఎర్రోళ్ల స్వప్న పిట్టల భవాని పాలాటి రమేష్ మాడిపల్లి కట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలో ముందస్తు ఉగాది వేడుక






**కేసముద్రం, మార్చి 29, (తరంగాలు)** కేసముద్రం మండలం పెను గొండ గ్రామపంచాయతీ లోని కట్టు గూడెం ఎం పి పి ఎస్ పాఠశాలలో శనివారం ముందస్తు విశ్వా వసునామ సంవత్సర ఉగాది వేడుకలు నిర్వహించిన పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు షమీం, ఉగాది పండగ పర్వదినాన్ని తెలుగు సంప్రదాయ ప్రకారం తెలుగు సంవత్సరముగా మరియు కొత్త సంవత్సరం ఉగాది పండగ పర్వదినాన్ని తెలుగు ప్రజలు చాలా సాంప్రదాయ పద్ధతిలో మొదటి పండగగా భావించి అంగరంగ వైభవంగా జరుపుకుంటారని ఉగాది పండగ యొక్క విశిష్టతను విద్యార్థులకు వివరించారు. అలాగే తెలుగు నూతన సంవత్సరం ఇంగ్లీష్ క్యాలెండర్ తో సంబంధం లేకుండా పంచాంగం ప్రకారం నెలలను మాసాలతో తిధులతో మంచి రోజులను చూసుకుంటారని అలాగే శుభ ముహూర్తాలను ఈ పంచాంగం ద్వారానే నిర్ణయిస్తారని విద్యార్థులకు వివరించారు. అలాగే ఈ విశ్వా వసునామ తెలుగు సంవత్సర శుభాకాంక్షలు విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు

**తెలిపిన మండల పార్టీ అధ్యక్షుడు బొబ్బల పద్మారెడ్డి**



**ఆలేరు ఆర్సీ, మార్చి29(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో శనివారం రోజున తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులు అర్పించి తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ 1982 మార్చి 29న అన్న నందమూరి తారక రామారావు చేతుల మీదుగా తెలుగుదేశం పార్టీ అవిర్భావం జరిగింది. తెలుగుదేశం పార్టీ నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు పార్టీ 43వ ఆవిర్భవ దినోత్సవ శుభాకాంక్షలు ఆ కారణ జన్ముడు నందమూరి తారక రామారావు మహోన్నతమైన తెలుగుదేశం పార్టీని చల్లగా కాపాడుకుంటూ వస్తున్న ప్రజల పక్కన నిలబడి ప్రజలే దేవుళ్ళు సమాజమే దేవాలయం అని కీర్తిస్తున్న భారతదేశంలో ఒకే ఒక వ్యవస్థ తెలుగుదేశం పార్టీ. ఈ శనివారం రోజున తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం చెంది 43వ వసంతాలు జరుపుకుంటున్నామని ఈ సందర్భంగా శనివారం నాడు ఆత్మకూరు(ఎం)మెయిన్ రోడ్డు మీద ఎన్టీఆర్ కి ఘనంగా నివాళులర్పించి తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరణ చేసినామని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల పార్టీ అధ్యక్షులు బొబ్బల పద్మారెడ్డి ,సామ కృష్ణారెడ్డి, దయానందం, తదితరులు, పాల్గొన్నారు.

## మృతుడు తోటకూరి మల్లయ్య యాదవ్ కుటుంబానికి 5000 ఆర్థిక సహాయం

**కేహెచ్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కొప్పుల హరిదీప్ రెడ్డి సౌజన్యంతో**

**బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కొమిరెల్లి నర్సిరెడ్డి అందచేత**




**ఆలేరు ఆర్సీ, మార్చి29(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం తిమ్మాపురం గ్రామంలో శుక్రవారం సాయంత్రం స్వగృహంలో మరణించిన తోటకూర మల్లయ్య యాదవ్ కుటుంబానికి కెహెచ్ఆర్ ఫౌండేషన్ అధినేత బీఆరెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొప్పుల హరిదీప్ రెడ్డి తరఫున 5000ల రూపాయల ఆర్థిక సహాయం వాళ్ళ కుటుంబానికి అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కొమురెల్లి నర్సిరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల పార్టీ ఉపాధ్యక్షులు గొడ్డటి శ్రీనివాస్ యాదవ్, తుమ్మల(జీపు) నర్సిరెడ్డి, తుమ్మల మహేందర్ రెడ్డి, తొలుపునూరి మల్లయ్య, తుమ్మల రవీందర్ రెడ్డి, కోసన అబ్బయ్య, కొసన అంజయ్య, కొసన నర్సయ్య,కొసన సోమయ్య,కొమిరెల్లి ప్రతాప్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మైనార్టీ కుటుంబాలకు రంజాన్ తోఫా పంపిణీ చేసిన తాజామాజీ కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్



**ఆలేరు ఆర్సీ, మార్చి29(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మున్సిపాలిటీ 23వ వార్డులో నివసిస్తున్న మైనార్టీ కుటుంబాలకు రంజాన్ పండుగ సందర్భంగా స్థానిక తాజామాజీ కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్ ఆధ్వర్యంలో రంజాన్ తోఫా పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా జరుపుకునే అతిపెద్ద పండుగలలో రంజాన్ పండుగ కూడా ప్రముఖమైందని అన్నారు. చెడు భావనలు అధర్మాన్ని ద్వేషాన్ని రూపుమాపే గొప్ప పండుగ రంజాన్. ఈ పవిత్ర మాసంలో ఉపవాస దీక్షలు ప్రేమ దయ సౌభ్రాతృ గుణాలను పంచుతాయని పవిత్రమైన రంజాన్ మాసంలో చిన్నపిల్లల నుంచి మొదలుకొని వయోవృద్ధుల వరకు కూడా కఠోర నియమాలతో ఉపవాస దీక్షలు చేయడం గొప్ప విశేషం అన్నారు. రంజాన్ మాసం మత సామ్యరస్యానికి ప్రత్యేకంగా నిలుస్తుందని హిందూ ముస్లిం భాయి భాయి లౌకికవాదం మన జన్మ హక్కు అని అంటూ భువనగిరి పట్టణంలో ముస్లిం సోదరి సోదరులందరూ ఆనందోత్సవాలతో రంజాన్ పండుగను ఘనంగా జరుపుకోవాలని అందరికీ రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నువ్వుల రాజు, బర్రె నరేందర్, భుషపాక రవి, గోపిరాజు ప్రభాకర్, రాము, సాయి, మహేందర్, నాగరాజు, తదితరులు పాల్గొనడం జరిగింది.

## సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన కాంగ్రెసు పార్టీ మండల ఉపాధ్యక్షుడు



**ఆలేరు ఆర్సీ, మార్చి29(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం గంధమల్ల గ్రామంలో పది లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులకు శనివారం కాంగ్రెస్ మండల పార్టీ ఉపాధ్యక్షులు బత్తరాములు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం గెలిచిన నాటి నుండి నేటి వరకు గ్రామాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు జింకల ఎల్లేష్ యాదవ్ ,ఓబిసి గ్రామ శాఖ అధ్యక్షుడు జూపల్లి తిరుపతి, కుంభ వెంకటేష్, ఆవుల వెంకటేశం, ఆవుల కృష్ణమూర్తి , ఆలేటి శ్రీశైలం, బ్యాగరి అశోక్, బొత్త నకయ్య, బొత్త మామిడి శెట్టి మహేష్, బొత్త మల్లయ్య, కొత్త దయానంద్, కూతురు సత్తయ్య , కుమ్మరి బాలనారి, తదితరులు పాల్గొన్నారు.

## సొంత మండలంలోఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకి మొదటి చుక్కెదురు

### 'ప్రీమియర్' కార్మిక గుర్తింపు సంఘం ఎన్నికల్లో బీఆర్ఎస్ కేవీ ఘనవిజయం



**ఆలేరు ఆర్సీ, మార్చి29(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం కందుకూరు గ్రామంలోని ప్రీమియర్ ఎక్స్ ప్లోజివ్స్ (బాంబుల) కంపెనీలో జరిగిన కార్మిక గుర్తింపు సంఘం ఎన్నికల్లో బీఆర్ఎస్ కేవీ, బీఎంఎస్ కూటమి ఘన విజయం. సీఐటీయూపై 30 ఓట్ల మెజారిటీతో విజయం సాధించిన బిఆర్ఎస్ కేవీ. బిఆర్ఎస్ కేవీ : 209బీ సీఐటీయూ: 179 బీ హెచ్ఎంఎస్: 1బీ బీఎంఎస్: 1బీ బీఆర్ఎస్ కేవీ విజయంతో కంపెనీ ప్రాంగణంలో బీఆర్ఎస్ శ్రేణుల సంబరాలు.

## ఉగాది పండగ శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ శాంతికుమార్



**ఆలేరు ఆర్సీ, మార్చి29(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండల ప్రజలకు ఉగాది పండగ శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ పార్టీ ఆత్మకూరు మండల సోషల్ మీడియా కన్వీనర్ పల్లెర్ల శాంతికుమార్. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ శ్రీ విశ్వావాసు నామ సంవత్సరం ఉగాది యుగాది ఆది అనే పదాలు కలిసి ఉగాది అనే పదం ఏర్పడింది. యుగం అంటే ఉగాది అంటే వయస్సు ఆది అంటే ప్రారంభం అని మామిడి కాయలు వేపపువ్వు బెల్లం పులుపు కారం ఇలా షడ్రుచులతో కూడిన ఉగాది పచ్చడిని పండుగ వేళ తయారు చేస్తారు. ఉగాది రోజున పంచాంగం రాశిఫలాలు చూసుకోవడం ఆనవాయితీ అని అన్నారు.

## శ్రీ రత్నలో ఉగాది వేడుకలు



**తరంగాలు సంగెం** మండలంలోని శ్రీ రత్న విద్యాలయంలో ఉగాది వేడుకలు పాఠశాల కరస్పాండెంట్ మచ్చిక వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయినిలు, విద్యార్థిని విద్యార్థులు తయారుచేసిన ఉగాది పచ్చడి ముందుగా పాఠశాలలోని అందరి విద్యార్థిని విద్యార్థులకు అందజేసిన అనంతరం కరస్పాండెంట్ ప్రిన్సిపల్ మాట్లాడుతూ తెలుగు నూతన సంవత్సరం ఉగాది పండుగ తో మొదలవుతుందని, ఉపాధ్యాయ బృందానికి, విద్యార్థిని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. తెలుగు పండుగలు ఈరోజుతో అన్ని ముగుస్తాయని తెలిపారు. ఉగాది పచ్చడలోని షడ్రుచులు మనిషి జీవితంలో వచ్చే సుఖ సంతోషాలకు ప్రతీక. జీవితంలో మనిషి అన్ని అనుభవించాలని ఉగాది పచ్చడి సారాంశం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ శ్రీలత, వైస్ ప్రిన్సిపల్ వనజ, మంజుల, స్రవంతి, సునీత, రమ్యశ్రీ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# యావపూర్ గ్రామంలో జైబాపు జైభీం జైసంవిధాన్ కార్యక్రమం






### -ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య,బొజ్జ సంధ్య రెడ్డి



**ఆలేరు ఆర్సీ, మార్చి29(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలం యావపూర్ గ్రామంలో శనివారం రోజున జై బాపు జైభీం జై సంవిధాన్ అనే నినాదంతో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఇచ్చిన పిలుపు మేరకు సంవత్సరం పాటు ఈ కార్యక్రమాన్ని నిర్వహించానున్నారు. ఈ పిలుపు మేరకు యావపూర్ గ్రామంలో జైబాపు జైభీం జై సంవిధాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ఈ కార్యక్రమ ఇంఛార్జి బొజ్జ సంధ్య రెడ్డిలు ముఖ్యఅతిథిలుగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ భారతదేశ రాజ్యాంగం అమలుకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. నేడు పేద బలహీన వర్గాల ప్రజల ఆకాంక్షలు నెరవేరటం లేదని, ప్రధానికి పేద ప్రజల కంటే బడా బాబులే ముఖ్యం అన్నారు. రాజ్యాంగం కేవలం ఒక పుస్తకం కాదు అంబెడ్కర్ గాంధీ పూలే లాంటి గొప్ప వాళ్ళ ఆలోచనలతో కూడిన ఒక పవిత్ర గ్రంథం అన్నారు. పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగాన్ని బీజేపీ పార్టీ అనగదొక్కాలని చూస్తుందన్నారు. అమిత్ షా అంబెడ్కర్ ని పార్లమెంట్ సాక్షిగా అవమానించారన్నారు. గ్రామ మండల స్థాయిలో ఈ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకొని వెళ్లాలని కోరారు.గాంధీ అంబెడ్కర్ ఆశయాలను సిద్ధాంతాలను దేశంలో అమలు చేయాల్సిన సమయం వచ్చిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను ఒక్కొకటి అమలు పరుస్తూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం అందజేసిన పథకాలను కూడా కొనసాగిస్తుందన్నారు. కానీ టిఆర్ఎస్ నాయకులు పింక్ మీడియా ద్వారా ప్రభుత్వం చేస్తున్న పనులను ఓర్వలేక వ్యతిరేకమైన అంశాలను సోషల్ మీడియా ద్వారా విషం చిమ్ముతుందని అన్నారు.

బొమ్మలరామారం మండలంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎవరు అధైర్య పడకుండా ముందుకు సాగాలన్నారు. గత ప్రభుత్వం చేసిన అప్పులను తప్పులను సరిదిద్దుకుంటూ సీఎం రేవంత్ రెడ్డి ఒకవైపు సంక్షేమం మరోవైపు అభివృద్ధిని చేస్తున్నారని మన గ్రామాలలో కూడా ఎక్కడ ఏ సమస్య ఉన్న నా దృష్టికి తీసుకొని వస్తే తప్పకుండా అధికారులతో మంత్రులతో మాట్లాడి సమస్యను పరిష్కారం చేస్తానని ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య తెలిపారు.

# బ్రహ్మోత్సవాలలో భాగంగా వెంకటేశ్వర స్వామికి వైభవంగా ఆఖరి శనివారం పూజలు.





### -దేవాలయంలో స్వామివారి 100 చిత్రపటాలు అందజేసిన ప్రముఖ వ్యాపారి నాళ్ల వీరన్న దంపతులు

### -ఆశీర్వదించిన ఆలయ ప్రధాన అర్చకులు శ్రవణ్ కుమార్

**కేసముద్రం, మార్చి 29, (తరంగాలు)** కేసముద్రం మండలంలోని తాళ్ల పూసపల్లి గ్రామంలోని స్వయంభూ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆఖరి శనివారం పూజలు అర్చకులు శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.(ఆలయ ట్రస్ట్ సబ్యబల్) ఆలయ పూజారులు గంప లక్ష్మణాచార్యులు, గంప శ్రావణ కుమార్, రాజగోపాలచరీ, విజయ సారధి , రాఘవచరీ, రతనమాచార్యులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం స్వామీ వారికి తెలుగు నామ సంవత్సరం ఉగాదికి ముందు నాలుగు మరియు ఐదు శనివారాలు బ్రహ్మోత్సవాలలో భాగంగా ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని తెలిపారు. గ్రామం నుండే కాకుండా మండలం చుట్టూ ప్రక్కల గ్రామాల నుంచి ప్రజలు తండోపతండాలుగా తరలి వచ్చి పూజలు నిర్వహిస్తారాన్నారు. గతంలో ఇక్కడ స్వామీ వారి దేవాలయం చుట్టూ ఎడ్ల బండ్లు కూడ తిరిగేవని, నాలుగు వారాలు పండుగ వాతావరణం ఉండేదని, కోరిన కోర్కెలు తీర్చే దేవుడిగా ప్రజలు కొలుస్తారని అన్నారు. శనివారం సందర్భంగా మానుకోట జిల్లా కేంద్రానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త ప్రకాష్ ఎలక్ట్రికల్ అధినేత నాళ్ళ వీరన్న మహేశ్వరి దంపతులు స్వామి వారి చిత్రపటాలు ప్రతి ఇంటా ఉండాలన్న ఉద్దేశంతో దేవుడి 100 ఫోటోలు ప్రేమ్ కట్టించి ఆలయ ప్రధాన అర్చకులకు అందించడం జరిగింది వీరికి స్వామివారి అనుగ్రహం కలగాలని ఆలయ అర్చకులు తెలిపారు.

# ఫ్యానుకు ఉరి వేసుకుని యువతి ఆత్మహత్య .



**పాలేరు ఆర్సీ 29మార్చి (తరంగాలు).** తిరుమలాయపాలెం మండల కేంద్రంలో ఈరోజు మధ్యాహ్నం 2 గంటల సమయంలో 20 సంవత్సరాల యువతి ఫ్యానుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. మృతురాలి వివరాలు బాతుల ఉదీప తండ్రి పేరు ఉపేందర్, వయస్సు 20 సంవత్సరాలు, కులం యాదవ, బీటెక్ మూడవ సంవత్సరం R/o మంగళ గూడెం, ఖమ్మం రూరల్ మండలం. గత ఆరు నెలల క్రితం కాలేజీలో కిందపడి తలకు బలమైన గాయం కావడంతో తలలో రక్తం గడ్డ కట్టి హైదరాబాదులోని కిమ్స్ హాస్పిటల్ నందు చేర్పించి చికిత్స పొంది, తిరిగి ఇంటికి వచ్చిన తర్వాత మందులు వాడుతూ వుంటూ ఏమి గుర్తు రాక ఇబ్బంది పడుతూ, మానసికంగా బాధపడుతూ ఉండగా, గత మూడు రోజుల క్రితం తిరుమలయపాలెంలో తన మావయ్య అయిన మండల బిక్షం ఇంటికి వచ్చి ఉంటుంది. ఈరోజు తన మావయ్య ఇంట్లో మానసికంగా ఇబ్బంది పడుతూ ఫ్యానుకు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుంది. యువతి తల్లి బాతుల ఉమా ఫిర్యాదు మేరకు స్థానిక ఎస్సై కూచిపూడి జగదీష్ కేసు నమోదు చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగింది.

# కేసముద్రం మున్సిపాలిటీ సమస్యలపై ఎమ్మెల్యేకు వినతిపత్రం

**-మురళినాయక్ కు సమస్యలను వివరించిన డిసిసి ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి**



**కేసముద్రం, మార్చి 29, (తరంగాలు)**
కేసముద్రం మున్సిపాలిటీగా ఏర్పడి రెండు నెలలు దాటినా ప్రజలు సమస్యలతో అనేక ఇబ్బందులు పడుతున్నారని మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ మురళి నాయక్, కు డిసిసి ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు ప్రజా సమస్యలపై వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కేసముద్రం మున్సిపాలిటీ గా నూతనంగా కేసముద్రంవిలేజ్ కేసముద్రం స్టేషన్ అమీనాపురం ధన్నసరి సబ్ స్టేషన్ తండా గ్రామపంచాయతీలను కలుపుతూ నూతన మున్సిపాలిటీ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఇట్టి మున్సిపాలిటీ ఏర్పడి రెండు నెలల కాలంలో వరంగల్ కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్ను తాత్కాలిక కేసముద్రం మున్సిపాలిటీ కమిషనర్ గా నియమించినారని వారితోపాటు పింగని ప్రభాకర్, వార్డు ఆఫీసర్గా ఎండి అన్సర్, బిల్ కలెక్టర్గా నియమించడం జరిగిందని తెలిపారు. పూర్తిస్థాయిలో మున్సిపాలిటీలో అన్ని విభాగాల అధికారులను నియమించి మున్సిపాలిటీ పరిపాలన జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని మున్సిపాలిటీ గతంలో ని ఐదు గ్రామాలలో అనేక సమస్యలతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ఉన్న అధికారులకు కూడా అందుబాటులో ఉండడం లేదని అదే విధంగా మున్సిపాలిటీ పరిధిలో ఎన్ఆర్ఈజీఎస్ క్రింద కోటి 50 లక్షల మంజూరు అయితే మున్సిపాలిటీలో ఎన్ఆర్ఈజీఎస్ పనులు చేరాలని కలెక్టర్ నిలుపుదల చేయడం జరిగిందని అన్నారు కావున మీరు మున్సిపాలిటీ పరిధిలో ఐదు గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక నిధులను మంజూరు చేసి అభివృద్ధి చేసే విధంగా నిధులను మంజూరు చేయాలని కోరారు అదేవిధంగా మున్సిపాలిటీ పరిధిలో అమీనాపురం గ్రామంలో గత నాలుగు సంవత్సరాల నుండి రేషన్ డీలర్లు చేసిన అవకతవకల వలన గ్రామ పంచాయతీలందరూ రేషన్ బియ్యం రాక ఇబ్బంది పడుతున్నారని కావున దీనిపై తమ చర్యలు తీసుకొని ఏప్రిల్ ఒకటి నుండి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం వరకు డీలర్ షిప్ ఉన్న సమస్యలను తొలగించి అమీనాపురం ప్రజలకు బియ్యం అందే విధంగా చూడాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యేను కోరారు.

# మాట్లాడే పెదాల కన్నా సహాయం చేసే మనసు చాలా గొప్పది

**ఎం.సి.ఐ.బి.ప్రపంచ డ్యాన్స్ అవార్డు గ్రహీత శేఖర్ పుట్టిన రోజు సందర్భంగా200 మంది నిరుపేదలకు అన్నదానము**



**కల్వకుర్తి,మార్చి 29 తరంగాలు ప్రతినిధి:**
మాట్లాడే పెదాల కన్నా సహాయం చేసే మనసు చాలా గొప్పదని శేఖర్ డాన్స్ మాస్టర్ అన్నారు.కల్వకుర్తి పట్టణంలో శేఖర్ డాన్స్ మాస్టర్,నేషనల్ క్రైమ్ ఇన్ఫర్మేషన్ బ్యూరో డిప్యూటీ డైరెక్టర్ ఆంధ్ర ప్రదేశ్ తెలంగాణ విధులు నిర్వహిస్తున్న శేఖర్ పుట్టిన రోజు శనివారం కల్వకుర్తి పట్టణంలో తిలక్ నగర్ కాలనీ మరియు దేవరకొండ రోడ్డు వద్ద గల నిరుపేద కుటుంబాలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.దాదాపు అన్నదాన కార్యక్రమంలో 200 మంది వరకు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. చిన్న పెద్ద తేడా లేకుండా అందరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములయ్యారు. ఈ సందర్భంగా శేఖర్ మాట్లాడుతూ మాట్లాడే పెదాల కన్నా సహాయం చేసే మనసు చాలా గొప్పదని ఆ సంకల్పంతో గత కొన్ని సంవత్సరాల నుండి డాన్స్ మాస్టర్ మరియు జర్నలిస్టుగా కొనసాగుతూ నేషనల్ క్రైమ్ ఇన్ఫర్మేషన్ బ్యూరో డిప్యూటీ డైరెక్టర్ ఆంధ్రప్రదేశ్ తెలంగాణ గా నిధులు నిర్వహిస్తున్నానని. శనివారం తన పుట్టిన రోజు సందర్భంగా శేఖర్ స్వచ్ఛందంగా పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఒక పూట ఒక నిరుపేద కుటుంబానికి ఆకలి తీర్చడానికి తనవంతుగా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందనిఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆనంద్ పాస్టర్. బాల్రాజ్. సంతోష్. ఆనంద్ కుమార్. సాయి ప్రసాద్. ప్రకాష్. కిరణ్. డానియల్. శేఖర్ మాస్టర్ కుటుంబ సభ్యులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# శ్రీ సీతారామ కళ్యాణం ఆహ్వాన కరపత్రాలు





**మహబూబాబాద్ జిల్లా బ్యూరో మార్చి 29 తరంగాలు:**
శనివారం మహబూబాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 67వ సీతారామ కళ్యాణ వసంత నవరాత్రి మహెూత్సవ ఆహ్వాన కరపత్రాలను ఎమ్మెల్యే డా.భూక్యా మురళి నాయక్ ఆవిష్కరించారు.సీతారాముల కళ్యాణం ఉత్సవ కమిటీ సభ్యులతో ఎమ్మెల్యే డా. మురళీ నాయక్ క్యాంప్ కార్యాలయంలో కమిటీ సభ్యులతో చర్చించడం జరిగింది. కమిటీ సభ్యులు తమ తమ బాధ్యతలను సక్రమంగా నిర్వహించి సీతారాముల కళ్యాణం విజయవంతం చేయాలని కమిటీ సభ్యులను కోరారు.ఈనెల 30 నుంచి ఏప్రిల్ 6 వరకు జరిగే సీతారామ మహెూత్సవ కార్యక్రమాలను మహబూబాబాద్ ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు ,తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రజలకు మంత్రి పొంగులేటి ఉగాది శుభాకాంక్షలు



**ఖమ్మం జిల్లా బ్యూరో/తరంగాలు మార్చి 29 ఖమ్మం :**
తెలంగాణ ప్రజలకు ఇందిరమ్మ రాజ్యంలో ప్రతిరోజూ పండగ రోజే అని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు.తెలుగు సంవత్సరాది ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రజలకు, ప్రత్యేకించి ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలుపుతూ శనివారం ఓ ప్రకటన విడుదల చేశారు. గడిచిన 15 నెలల కాలంలో ఇందిరమ్మ ప్రభుత్వం చేసిన పాలనపై తెలంగాణ ప్రజలందరూ సంతృప్తితో ఉన్నారని పేర్కొన్నారు. అన్ని వర్గాల ప్రజలకు కావాల్సిన అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వంలో జరుగుతుందని తెలిపారు. మహిళల కోసం ఆర్టీసీ ఉచిత బస్సు, రూ.500కే గ్యాస్ సౌకర్యం కల్పించినట్లు పేర్కొన్నారు.రైతులకు రుణమాఫీ,రైతు బంధుతో పాటు సన్నాలకు బోనస్ కల్పించిన ఘనత తమదేనన్నారు.ఇళ్లు లేని పేద, మధ్యతరగతి ప్రజల కోసం ఇందిరమ్మ ఇండ్లను విడతల వారీగా మంజూరు చేస్తూ వస్తున్నామని దీనిపై ప్రజలంతా హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.తాజాగా ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనారిటీ నిరుద్యోగ యువకుల ఉపాధి కోసం రాజీవ్ యువవికాస్ పేరుతో రూ. 50వేల నుంచి రూ.4లక్షల రుణం ఇచ్చే పథకాన్ని కూడా ప్రవేశపెట్టినట్లు తెలిపారు.దీని ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 119 నియోజకవర్గాల్లోని సుమారు 5లక్షల మందికి పైగా యువతకు ఉ పాధి దొరుకుతుందని వెల్లడించారు.ఆదివారం నుంచి ప్రారంభం కానున్న 'శ్రీ విశ్వావసు నామ'సంవత్సరంలోనూ ఇదే రకమైన పాలనను కొనసాగిస్తూ తెలంగాణ ప్రజలకు మరిన్ని సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలను దరిచేరుస్తామని ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి పేర్కొన్నారు.

# నియో గీతాంజలి స్కూల్లో ఉగాది ముందస్తు సంబరాలు



**తరంగాలు కుత్బుల్లాపూర్**
ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని నిజాంపేటలోని నియో గీతాంజలి స్కూల్లో వేడుకలు వైభవంగా జరిగాయి. ఉగాది పండుగ సంబురాలు పలు రాష్ట్రాల విద్యార్థుల సాంప్రదాయ వస్త్రాలు ధరించి అందర్నీ ఆకట్టుకున్నాయి.నియో గీతాంజలి డైరెక్టర్ రమాదేవి ప్రిన్సిపాల్ రఘుబాల లు ముఖ్య అతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపల్ రఘుబాల, స్కూల్ డైరెక్టర్ రమాదేవి లు మాట్లాడుతూ... సాంస్కృతి సాంప్రదాయాలకు పెద్దపీట వేస్తూ ఉగాది పండుగ యొక్క విశిష్టతలను భవిష్యత్ తరాలకు కళ్ళకు కట్టినట్టుగా పండుగ యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించామన్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ ఆకట్టుకున్నాయి.ఇందులో భాగంగా ఉగాది పంచాంగాన్ని చదివి వినిపించి అందరికీ ఉగాది పచ్చడిని పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో స్కూల్ టీచర్లు,విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# గుర్తుతెలియని వాహనం ఢీకొన్న వ్యక్తి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి

**జఫర్గడ్ ప్రతినిధి, మార్చ్ 29,(తరంగాలు):**
గుర్తు తెలియని వాహనం ఢీకొని యువకుడు మృతి మండలం లోని తిమ్మంపేట గ్రామ శివారులో 25.3.2025 రోజున గుర్తు తెలియనివాహనం ఢీకొన్న ఘటనలో గాయపడిన స్టేషన్ ఘనపూర్ మండలం మీదికొండ గ్రామానికి చెందిన పాసులు నాగరాజు ఆసుపత్రి లో చికిత్స పొందుతూ శనివారం మరణించగా మృతుని బావ కలిపాక ప్రభాకర్ పిర్యాదు మేరకు జఫర్గడ్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని యస్ ఐ తెలిపారు.

# బ్రిలియంట్ ఇంగ్లీషు మీడియం స్కూల్ లో ఉగాది సెలెబ్రేషన్స్



**ఆలేరు ఆర్సీ, మార్చి29(తరంగాలు):**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని బ్రిలియంట్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో శనివారం రోజున ఉగాది సెలెబ్రేషన్స్ నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పావని కోటేశ్వరి ఉగాది పండుగ ప్రత్యేకతను విద్యార్థులకు వివరించడం జరిగినది. విద్యార్థులు సాంప్రదాయ దుస్తువులలో అలరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పావని కోటేశ్వరి, మిషన్ పరివార్తన్ టీమ్ డా " చంద్రవాసు, పరమేష్, కుమారి, ఉపాధ్యాయులు యాదగిరి, సూర్య, రజిత, వైష్ణవి, లావణ్య, విజయ, మెహరాజ్, నాగరాణి, నాగలక్ష్మి,అశ్విని, భవాని, మౌనిక, అలివేణి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# వేసవిలో ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తీసుకోవాలి

**డాక్టర్ సాయి సుచరిత**



**గణపురం మార్చి 29(తరంగాలు):**
ప్రస్తుత వేసవి సందర్భంగా ప్రతి ఒక్కరూ ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని డాక్టర్ సాయి సుచరిత అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి ఆశ వర్కర్లు సిబ్బంది కి సికిల్ సెల్ వ్యాధి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సాయి సుచరిత మాట్లాడుతూ ఎండ తీవ్రత పెరుగుతుందని ఎండలో తిరుగడం ఆరోగ్యానికి మంచిది కాదని తప్పనిసరిగా వెళ్లాల్సి వస్తే జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ రాజేశ్వరి సిబ్బంది, ఆశ వర్కర్ లు పాల్గొన్నారు.

## విశ్వ వాసు నామ సంవత్సరం ఉగాది. స్వాగతం



కేసముద్రం,మార్చి 29, (తరంగాలు)
ఉగాది వచ్చిందీ, కొత్త ఆశలు తేచిందీ,
విశ్వ వాసు నామం సిరుల పూల దండీ!
పచ్చడి రుచులతో జీవితం నడుస్తది,
తీపు, పులుపు, కారం మధురం కలుస్తది.
కొత్త ఆకాంక్షలతో కాలం మెరుగవ్వాలి,
సిరిసంపదలతో అందరూ సంతోషించాలి.
మంగళ ఘంటలు మ్రోగె, పూజల పండుగ,
భవిష్య ఫలితాలు, ఆశల విందు గోగ.
పంచాంగ శ్రవణం వినె, భవిష్య గమనించు,
సత్కర్మల దీపం వెలిగించు, వెలుగించు.
మంచి పనులు చేయమని ఈ రోజు బోధించు,
సద్గుణాలు పెంచమని మనసు చెప్పించు.
సూర్యోదయం లాంటి ఆశయాల జ్యోతి,
ఆనందపు నాట్యం మనసును ముంచుతది.
ధర్మ మార్గమును నమ్మి ముందుకు సాగె,
కుటుంబ సౌఖ్యంతో ఉల్లాసం నింపె.
ప్రకృతి కొత్త గౌరవముతో ముసుగుపట్టె,
వసంత రాగాలతో లోకం నవ్వె.
చెట్లకు కొత్త చిగుర్లు, పూవులకు వాసన,
సంతోష జల్లు కురిపించు కాలగమన.
ఈ విశ్వ వాసు నామ సంవత్సరమందు,
అందరికీ అక్షయ ఆనందము అందు!
శిరం శెట్టి సురేందర్ తెలుగు పండిట్
మోడల్ స్కూల్ కల్వల కే సముద్రం మండలం

# డీసీసీబీ స్థాయి సహకార సంఘాలను బలోపేతం చేయాలి



–డీసీసీబీ జిల్లా స్థాయి సాధికార కమిటీ సమావేశంలో టీజీ క్యాబ్ చైర్మన్ రవీందర్ రావు



**హన్మకొండ ప్రతినిధి,29మార్చి,తరంగాలు:** డీసీసీబీ స్థాయి సహకార సంఘాలను బలోపేతం చేయాలని టీజీ క్యాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు సూచించారు. శనివారం జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన జిల్లా స్థాయి సాధికార కమిటీ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన డీసీసీబీ స్థాయి సహకార సంఘాలను బలోపేతం చేయుటకు తీసుకోవాల్సిన చర్యలపై,సంఘాల అంతర్గత సమస్యల పరిష్కారం పై,ప్రభుత్వ జివో 44 అమలుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం హన్మకొండ డిసిఓ గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన సంజీవ రెడ్డిని చైర్మన్ కండువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వరంగల్ డిసిఓ నీరజ,హన్మకొండ డిసిఓ సంజీవ రెడ్డి,జనగాం డిసిఓ రాజేందర్ రెడ్డి,ములుగు డిసిఓ సర్దార్ సింగ్,సీఈఓ వజీర్ సుల్తాన్,జీఎం ఉష శ్రీ,డైరెక్టర్ జగన్ మోహన్ రావు, డిజిఏం అశోక్,మహబూబాద్ ఏఆర్ సయ్యద్

## రాజీవ్ యువ వికాస పథకం

**మహబూబాబాద్ జిల్లా బ్యూరో మార్చి 29 తరంగాలు:** తెలంగాణా రాష్ట్రంలోని షెడ్యూల్డ్ కులాలకు చెందిన నిరుద్యోగ యువతకు స్వయం ఉపాది అవకాశాలతో ఆర్థిక పురోగతి పెంపొందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకమైన "రాజీవ్ యువ వికాసం పథకం" ప్రకటించిందని ఈ పథకం క్రింద అర్హులైన ఎస్సి నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి పథకాలు అందించడానికి 2024-25 ప్రణాళికను ఆమోదించిందని, ఇందులో వ్యవసాయ అనుబంధ పథకాలు, పశుపోషణ పథకాలు, ఉద్యానవన పథకాలు, వాణిజ్య వ్యాపార పథకాలు, రవాణా రంగం పథకాలు ఉన్నాయని, జిల్లాలో అర్హత ఆసక్తి గల వారు ఆన్ లైన్ పోర్టల్ https://tgobmmsnew.cgg.gov.in ద్వారా 1. అధార్ కార్డు కార్డు/ఫుడ్ సెక్యురిటీ కార్డు లేదా వార్షిక ఆదాయ ధృవీకరణ పత్రము 3. కుల ధృవీకరణ పత్రము (తెలంగాణ ప్రభుత్వముచే జారీ చేయబడిన) 4. డ్రైవింగ్ లైసెన్సు ((ట్రాన్స్పోర్ట్ సెక్టార్) 5. పట్టదార్ పాస్ పుస్తకం (అగ్రికల్చర్ సెక్టార్) 6. సదరం సర్టిఫికేట్ (వికలాంగులు కొరకు) 7. పాస్ పోర్ట్ సైజు ఫోటో 8. వల్నరబుల్ (గ్రూప్ సర్టిఫికేట్ (మండల కమిటి చే దృవీకరించబడిన) సంబంధిత ధృవ పత్రములతో ఏప్రిల్ 5వ తేది లోపు మీసేవా నందు రిజిస్ట్రేషన్ చేసుకోగలరని మరియు ఈ పథమునకు సంబంధించి ఏవైనా సమస్యలు ఉంటే నివృత్తి చేయు నిమిత్తం ఐ డి ఓ సి మహబూబాబాద్, మరియు ఎంపీడీవో /మునిసిపాలిటి కార్యాలయం నందు హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయడం జరిగిందని కె. శ్రీనివాస రావు, కార్యనిర్వాహక సంచాలకులు, ఎస్సీ కార్పొరేషన్, మహబూబాబాద్ వారు ఒక ప్రకటనలో తెలిపారు.

# అలంకార ప్రాయంగా డంపింగ్ యార్డ్

–చెత్తను కాల్చేచేస్తున్న సిబ్బంది.
–నిర్లక్ష్యం వహిస్తున్న సంబంధిత అధికారులు

**కల్వకుర్తి,మార్చి 28, తరంగాలు ప్రతినిధి:** ప్రజల ఆరోగ్యంతో పాటు పంచాయితీలకు అదనపు ఆదాయం సమకూర్చాలనే లక్ష్యంతో గత ప్రభుత్వం హయాంలో ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డ్ లు అలంకార ప్రాయంగా దర్శనమిస్తున్నాయి. నిర్వాహకులు గాలికి వదిలి వేయడంతో అవి నిరుపయోగంగా మారాయి. దీంతో ప్రజాధనం వృధాగా మారింది. గ్రామపంచాయతీ పారిశుద్ధ్య సిబ్బంది తడి పొడి చెత్తను వేరువేరుగా సేకరించి డంపింగ్ యార్డ్ కు తరలించి కంపోస్ట్ ఎరువు తయారు చేయాల్సి ఉండగా ఎక్కడ కూడా అమలు కావడం లేదు. నిధులు లేక పారిశుద్ధ్య కార్మికుల కొరతతో లక్ష్యం నెరవేయడం లేదు. ఒక్క షెడ్డు నిర్మాణానికి రూ "2.50 లక్షలు ఖర్చు చేశారు. పంచాయతీ కార్యదర్శులు పర్యవేక్షణ లోపంతో ఈ పథకం నీరుగారిపోయింది. సేంద్రియ ఎరువు తయారు చేయడం కోసం గ్రామ పంచాయతీలలో ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డులు నిరుపయోగంగా మారాయి.



**చెత్తను కాల్చేచేస్తున్న సిబ్బంది పర్యవేక్షణ చేసే అధికారులు ఎక్కడ..?**

కేంద్ర ప్రభుత్వం స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ పథకాన్ని తీసుకొచ్చింది. ఈ పథకం కింద తడి పొడి చెత్తను వేరు చేసి సేంద్రియ ఎరువును తయారు చేయాలి. ఇలా తయారు చేసిన ఎరువులను రైతులకు విక్రయించి గ్రామపంచాయతీకి ఆదాయాన్ని సమకూర్చుకోవాలి. కానీ అధికారుల పర్యవేక్షణ లోపంతో ఇది నీరు గారుతుంది. చెత్త సేకరణ వరకే సక్రమంగాసాగుతుండగా దానిని వేరు చేసి వ్యర్థాలను ఎరువుగా తయారు చేసే కార్యక్రమాన్ని చేపట్టడం లేదు.ఇండ్ల నుంచి సేకరించిన చెత్తను ట్రాక్టర్ ద్వారా తీసుకోవడం డంపింగ్ యార్డ్ లో డంప్ చేస్తున్నారు. తడి పొడి చెత్తని వేరు చేయకుండా కాల్చేస్తున్నారు. ప్రతి గ్రామ పంచాయతీలో ఇదేవిధంగా కొనసాగుతుంది. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ పథకం పూర్తిస్థాయిలో విఫలం అవ్వడానికి కారణం గ్రామ పంచాయతీలో సిబ్బంది కొరత సిబ్బంది తక్కువగా ఉండడంతో పంచాయతీ కార్యదర్శులపై పని భారం ఎక్కువగా పడుతుంది. ముఖ్యంగా చాలా చోట్ల నీటి వసతే లేదు.ఈ సమస్యల పరిష్కారానికి ఉన్నత అధికారులు చొరవ చూపి చర్యలు చేపడితే ప్రభుత్వం అనుకున్న లక్ష్యంనికి అనుగుణంగా చేరుకుంటుంది.ఈ విషయం పై ఎమ్మార్వో కి చరవాణి ద్వారా వివరణ అడగగా స్పందిస్తూ కార్యదర్శిలతో మీటింగ్ పెట్టి తడి,పొడి చెత్త వేరు చేసే విధంగాచర్యలుతీసుకుంటామని అన్నారు.

## పాలేరు నియోజకవర్గ ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు


తెలంగాణ బీసీ సంఘం పాలేరు నియోజకవర్గ ఇంచార్జ్ పోశం నాగార్జున.



**పాలేరు ఆర్సీ 29మార్చి (తరంగాలు).** ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గ ప్రజలకు ఉగాది పర్వదినం సందర్భంగా విశ్వావసు నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలుతెలిపారు. తెలంగాణ బీసీ సంఘం పాలేరు నియోజకవర్గ ఇంచార్జ్ పోశం నాగార్జున ఈ మేరకు ఆయన మాట్లాడుతూ... కొత్త సంవత్సరంలో ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు నెలకొని, ప్రతి ఒక్కరికీ ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్షించారు. తెలుగు సంవత్సరాది అయిన ఉగాది మన సంప్రదాయాలను, సంస్కృతిని ప్రతిబింబించేది మాత్రమే కాకుండా, నూతన ఆశలు, కొత్త లక్ష్యాలను ముందుకు తీసుకెళ్లే అద్భుతమైన శుభదినమని ఆయన పేర్కొన్నారు. ఉగాది పచ్చడి మాదిరిగా జీవితం కూడా చేదు, తీపి, కారం, వగరు, పులుపు, ఉప్పు రుచులతో కూడి ఉంటుందని, సమస్యలను సమర్థంగా ఎదుర్కొంటూ విజయపథంలో ముందుకు సాగాలని ప్రజలను కోరుకున్నారు. ఈ సందర్భంగా ఆయన తెలుగు భాషా గౌరవం, సంస్కృతి పరిరక్షణ, వ్యవసాయ రంగం అభివృద్ధి, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెంపుదలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మరింత శ్రద్ధ చూపించాలని సూచించారు. రైతులు, కార్మికులు, నిరుద్యోగ యువతకు కొత్త సంవత్సరంలో మరింత మంచి కలుగాలని అభిలషించారు.ఈ కొత్త సంవత్సరం ప్రతి ఇంటా శాంతి, సమృద్ధి, ఆనందాన్ని తెచ్చిపెట్టాలని కోరుకుంటూ, పాలేరు నియోజకవర్గ ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు.

# ఘనంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ వేడుకలు .





**మహబూబాబాద్ జిల్లా బ్యూరో మార్చి 29 తరంగాలు:** తెలుగుదేశం పార్టీ 43 ఆవిర్భావ దినోత్సవం.కోండపల్లి రామచందర్ రావు టిడిపి పార్లమెంట్ కన్వీనర్ మహబూబాబాద్ ఆధ్వర్యంలో జిల్లా టిడిపి ఆఫీస్ లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సుతారపు వెంకటనారాయణ టిడిపి రాష్ట్ర మాజీ కార్యదర్శి హజరైనారు.ప్రారంభంలో ఎన్టీఆర్ విగ్రహానికి భూక్యసునీత మంగీలాల్ టిడిపి పార్లమెంట్ హడహక్ కమిటీ సభ్యురాలు మరియు కోండపల్లి రామచంద్రమ్మ మాజీ ఎంపిటీసీ ,రాష్ట్ర మాజీ మహిళా అధికారి ప్రతినిధి పూలమాలవేశారు.అనంతరం రామచందర్ రావు జండా ఆవిష్కరించి ,కెక్ కట్ చెసారు.ఈ సందర్భంగా రామచందర్ రావు విలేకరులతో మాట్లాడుతూ తెలుగుజాతి ఆత్మగౌరవం కోసం అన్న ఎన్టీఆర్ టిడిపి స్థాపించి 9 నెలల్లోనె అదికారం చెపట్టి పెదప్రజలకు 2 రూ. కేజీ బియ్యం,ఇండ్లు ,జనతా వస్త్రాలు, పటేల్ పట్వారీ వ్యవస్థలు నిర్మూలన, మాండలిక వ్యవస్థ,స్త్రీ లకు ఆస్తిలో సమాన హక్కు కల్పించి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచాడని తెలిపారు. తరువాత నారా చంద్రబాబు నాయుడు అదికారం చెపట్టి జన్మభూమి, ప్రజలవద్దకు పాలన, గ్రామల్లో సి.సి రోడ్లు, మంచినీటి ట్యాంకులు,పాఠశాలలు,స్త్రీ లకు డాక్రా సంఘాలు ఏర్పాటు చేసినారని తెలిపారు. రాబోయే కాలంలో తెలంగాణ లో కూడా టిడిపి అధికారంలోకి వస్తుందని తెలిపారు. రాష్ట్రంలో ని ప్రతిఒక్కరికి టిడిపి 43 వఆవిర్భావ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి మాజీ పార్లమెంట్ ప్రదానకార్యదర్శి జి.రంజీత్ టిడిపి మాజీ పార్లమెంట్ అదికార ప్రతినిధి ప్రెమ్ చంద్ వ్యాస్,టిడిపి పార్లమెంట్ మాజీ ఉపాధ్యక్షులు పిట్టల రాము,మహ.బాద్ మండల పార్టీ అద్యక్షులు హరికిషన్, మాజీ రైతు పార్లమెంట్ కార్యదర్శి రాంరెడ్డి, మాజీ ఎస్సీ సెల్ పార్లమెంట్ అధ్యక్షులు ఎల్లయ్య, నాయకులు రాజన్న,బధ్రు,యవత నాయకులునరేశ్ ,రాము నర్సింహ,మైనారిటీ నాయకులు ఇమ్రాన్, దెవెందర్ పాల్గోన్నారు.

# రేషన్ కార్డుల ద్వారా పేదలకు సన్న బియ్యం

**-దేశంలోనే మొదటిసారి కాంగ్రెస్ పార్టీ రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం పంపిణీ అభినందనీయం..**
**-తలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకూరి ప్రభాకర్ రెడ్డి.**



**తలకొండపల్లి,మార్చి 29, తరంగాలు ప్రతినిధి:** రేషన్ కార్డుల ద్వారా పేదలకు సన్న బియ్యం పంపిణీ చేయడం అభినందనీయమని తలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకూరి ప్రభాకర్ రెడ్డి అన్నారు. ఈ సందర్బంగా డోకూరి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నేడు ఉగాది పర్వదినం సందర్బంగా రేషన్ షాపుల ద్వారా సన్నబియ్యం పంపిణి చేయడానికి ఏర్పాట్లు చేయడం సంతోషకరమన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుండి అనేక సంస్కరణలు చేపడుతోందని గుర్తుచేశారు. రేషన్ షాపుల ద్వారా సర్కార్.. సన్నబియ్యం ఇవ్వడం.. దేశంలోనే మొదటి సారి అవుతుందనన్నారు. తెలంగాణలో సీఎం రేవంత్ రెడ్డి ప్రజాపాలన సాగిస్తున్నారని,ఏడాది కాలంలోనే అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారని గుర్తుచేశారు.ఉగాది పర్వదినం రోజు రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం పంపిణి చేపట్టడం అభినందించదగ్గ విషయమన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా3 కోట్ల10 లక్షల లబ్ధిదారులకు సన్న బియ్యం రేషన్ షాప్స్ ద్వారా అందనున్నాయి.నేడు హుజుర్ నగర్ నియోజక వర్గంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ పథకాన్ని ప్రారంబించబోవడం హర్షనీయమన్నారు.ఈ కార్యక్రమం సన్న వడ్లు పండించే రైతులకు కూడా పరోక్షంగా లాభంచేకూరుతుందని తలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకూరి ప్రభాకర్ రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమం చేపడ్తున్నందుకు రాష్ట్ర సర్కార్కు, సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.

# పేదలకు ఇండ్లు ఇండ్ల స్థలాలు రేషన్ కార్డులు పెన్షన్లు ఇవ్వాలని మున్సిపల్ కార్యాలయం ముట్టడి

**-సిపిఎం పట్టణ కార్యదర్శి ఎంఏ ఇక్బాల్, పిఎసిఎస్ మాజీ చైర్మన్ మోరిగాడి చంద్రశేఖర్**



**ఆలేరు ఆర్సీ, మార్చి29(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపల్ కార్యాలయాన్ని పట్టణంలోని పేదలు ఇండ్లు ఇండ్ల స్థలాలు రేషన్ కార్డులు పెన్షన్లు ఇవ్వాలని సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన పాదయాత్ర ముగింపు సందర్భంగా శనివారం మున్సిపల్ కార్యాలయం ముట్టడి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన సిపిఎం పట్టణ కార్యదర్శి జిల్లా కమిటీ సభ్యులు సిపిఎం సీనియర్ నాయకులు పిఎసిఎస్ మాజీ చైర్మన్ మోడీగాడి చంద్రశేఖర్లు పట్టణంలోని అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు ఇండ్లు ఇండ్ల స్థలాలు వితంతు బీడీ కార్మిక పెన్షన్ వికలాంగ ఒంటరి మహిళ పెన్షన్లు వెంటనే ఇవ్వాలని ఇల్లు నిర్మించడం కోసం ఇంటి స్థలం లేని పేదలకు పట్టణంలో ఇంటి నిర్మాణానికి స్థలం కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. పేదల సమస్యలు పరిష్కరించాలని శుక్రవారం నాడు జరిగిన పాదయాత్ర ఆలేరు పట్టణ వ్యాప్తంగా ప్రజలతో మాట్లాడి శనివారం నాడు మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నాకు పిలుపు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా పట్టణంలోని అనేక ప్రాంతాల నుండి పేదలు దరఖాస్తులు తీసుకొని మున్సిపల్ కార్యాలయానికి చేరుకొని తమ సమస్యలు పరిష్కరించాలని ఇండ్లు ఇండ్ల స్థలాలు రేషన్ కార్డులు పెన్షన్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. అదేవిధంగా పట్టణంలో మౌలిక వసతుల కల్పన కోసం దృష్టి పెట్టాలని సుభాష్ నగర్ మహాలక్ష్మి రైస్ మిల్ నుండి శివాలయం వరకు మురుగు కాలువ నిర్మాణం చేపట్టాలని కాటమయ్య బస్తి నుండి పెద్దవాగు వరకు వరద కాలువ నిర్మాణం చేపట్టాలని కాటమయ్య బస్తి నుండి జాతీయ రహదారి వరకు రోడ్డు వేసి వీధి దీపాలు ఏర్పాటు చేయాలని అదేవిధంగా ప్రతి సంవత్సరం వర్షాకాలంలో ముంపుకు గురవుతున్న పెద్దమ్మ వాడ కుమ్మరి బస్తీలను రక్షించడం కోసం పెద్దమ్మ గుడి నుండి ఈదమ్మ గుడి వరకు వరద కాలువ నిర్మాణం చేపట్టాలని ఆలేరు పట్టణ ప్రజల తాగు సాగునీరు తీర్చడం కోసం తక్షణం ఆలేరు వాగులో నీటి ప్రవాహానికి అడ్డంగా చెక్ డ్యాములు నిర్మించాలని ఆలేరు పెదవాగు బ్రిడ్జిని వెడెల్ప్ చేయాలని ఆలేరులో వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మించాలని ఆలేరును రెవెన్యూ డివిజన్గా వెంటనే ప్రకటించాలని ఈదుల వాగు రత్నాల వాగులపై నిర్మాణం చేయాలని అసంపూర్తిగా ఉన్న సమీకృత మార్కెట్ నిర్మాణం పూర్తి చేయాలని ఆలేరు పట్టణంలో రైల్వే గేట్ వద్ద నిర్మిస్తున్న రైల్వే అండర్ పాస్ పనులను వేగంగా పూర్తి చేయాలని ఇలా పట్టణంలోని ప్రతి సమస్యను పరిష్కరించే విధంగా సిపిఎం నాయకులు ఈ విషయాలను స్థానిక మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ కి వివరాలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజలు ఇచ్చిన దరఖాస్తులు అన్నిటిని స్వీకరించి వాటిని మళ్లీ వెరిఫికేషన్కి పంపిస్తామని నిజంగా అర్హులకు ఇల్లు ఇళ్ల స్థలాలు పెన్షన్లు రేషన్ కార్డు రాకపోతే వెంటనే చర్యలు తీసుకొని సమస్యలు పరిష్కరిస్తామని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు మోరిగాడి రమేష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు జూకంటి పౌలు, గనగాని మల్లేష్, వడ్డేమాన్ బాలరాజు, మొరిగాడి మహేష్, చెక్క పరశు రాములు, దార్ల సిద్ధులు, కటకం సుదర్శన్, మోరిగాడి లక్ష్మణ్, మోరిగాడి అశోక్, బర్ల సిద్ధులు, ఘనగాని రాజు ,గొడుగు దాసు,యాసారపు ప్రసాద్, మొరిగాడి స్వరూప, అయిలి చంద్రకళ, అయిలి అంజమ్మ, ఎండి ఇస్మాయిల్, తదితరులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 25 నాటికి ఎస్టిపి పనులను పూర్తిచేయాలి





**-మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి**

**నల్గొండ ఆర్సీ,మార్చి 29,తరంగాలు:** ఏప్రిల్ 25 నాటికి నల్గొండ సమీపంలోని శేషమ్మ గూడెం వద్ద చేపట్టిన సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ పనులను పూర్తిచేయాలని రాష్ట్ర రోడ్డు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అధికారులను ఆదేశించారు.శనివారం ఆయన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్, నల్గొండ మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్ జె. శ్రీనివాస్ , ఇంజనీరింగ్, పబ్లిక్ హెల్త్ అధికారులతో కలిసి సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంటును తనిఖీ చేశారు.2014 లో 38 కోట్ల రూపాయలతో ఈ సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ మంజూరు అయిందని, ఇప్పటివరకు పనులు పూర్తి కాకపోవడం బాధాకరమని అన్నారు. నల్గొండ పట్టణంలో దాదాపు 80 శాతం ఇండ్లు ఎస్టిపి కనెక్షన్లు కలిగి ఉన్నాయని, ముఖ్యంగా వెంకటేశ్వర కాలనీ, రాఘవేంద్ర కాలనీ లాంటి అన్ని కాలనీలకు ఎస్టీపి కనెక్షన్ ఉందని, తక్కిన ఇండ్లకు కూడా ఎస్టీపీ కనెక్షన్లు ఇస్తామని ,అందువలన రానున్న 25, 30 రోజుల్లో ఎస్ టి పి నిర్మాణం పూర్తిచేయాలని మున్సిపల్ ఇంజనీరింగ్, పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ అధికారులను ఆయన ఆదేశించారు. సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ ను పూర్తి చేయడంతో పాటు, చుట్టూ గార్డెన్ ఏర్పాటు చేయాలని, మొక్కలు నాటించాలని, టైల్స్, పెయింటింగ్ వంటి వాటన్నింటినీ ఏర్పాటు చేయాలని చెప్పారు. నర్సప్పగూడ వద్ద ఇంకా అదునాతన సాంకేతిక పరిజ్ఞానంతో మరో ఎస్టిపి నిర్మాణాన్ని చేపట్టనున్నామని, ఇందుకు ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. నల్గొండ జిల్లాలో ప్రజలకు ఇబ్బంది కలిగించే ఎలాంటి పనులను తాము చేపట్టబోమని ఆయన స్పష్టం చేశారు. ఎస్ టి పి నిర్మాణంలో జిల్లా కలెక్టర్ తో పాటు, ప్రత్యేక అధికారి చొరవ తీసుకొని ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి నిర్మాణాన్ని త్వరితగతన పూర్తి చేయాల్సిందిగా పునరుద్ఘాటించారు.నల్గొండ పట్టణ కేంద్రం నడిబొడ్డున ఉన్న ఎన్జీ కళాశాల మైదానంలో హరితహారం మొక్కలు నాటించాలని, గార్డెన్ ఏర్పాటు చేయాలని, కళాశాల మైదానంలో ఎవరు చెత్త వేయకుండా చర్యలు తీసుకోవాలని, ఎవరైనా చెత్త వేస్తే జరిమానా విధించాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. పట్టణంలో ఫ్లైఓవర్లకు పెయింటింగ్ వేయించాల్సిందిగా మున్సిపల్ కమిషనర్ను ఆదేశించారు.అనంతరం మంత్రి ఛాయా సోమేశ్వర దేవాలయం వెనక వైపు ఉన్న డై సింగ్ కుంట రోడ్డును, అక్కడ ఉన్న ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించారు. మహాశివరాత్రి సందర్భంగా పచ్చల సోమేశ్వర స్వామి దేవాలయానికి వచ్చే వాహనాల పార్కింగ్ అభివృద్ధి కై స్థలాన్ని పరిశీలించారు. ఈకార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్ పబ్లిక్ హెల్త్ ఎస్ ఈ వెంకటేశ్వర్లు, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, ఆర్డిఓ అశోక్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి ,పబ్లిక్ హెల్త్,మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులు,మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్, మున్సిపల్ అధికారులు, తదితరులు మంత్రి వెంట ఉన్నారు.

# విస్డం పాఠశాలలో ఘనంగా ముందస్తు ఉగాది సంబరాలు






**పర్వతగిరి, (మార్చి 29)తరంగాలు:** మండల కేంద్రంలోని విస్డం పాఠశాలలో ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని ముందస్తు ఉగాది వేడుకలు వైభవంగా జరిగాయి.ఈ సందర్భంగా విద్యార్థులు సాంప్రదాయ వస్త్రాలు ధరించి,సాంస్కృతిక నృత్యాలతో అలరించారు. పాఠశాల ప్రిన్సిపాల్ అనుమాండ్ల దేవేందర్ ముందస్తు ఉగాది వేడుకలను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ... తెలుగు ప్రజలకు అతి ముఖ్యమైన పండుగ ఉగాది పండుగని, ఈ పండుగతో తెలుగు ప్రజలకు నూతన సంవత్సరం ప్రారంభమవుతుందని విద్యార్థులకు వివరించి, ఉగాది పచ్చడిలోని షడ్రుచుల ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం షడ్రుచుల సమ్మేళనమైన ఉగాది పచ్చడని విద్యార్థులందరికీ పంచారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు గొలుసుల సుధాకర్,వడగం శ్రీనివాస్, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు,విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# విజేతలకు బహుమతులు ప్రధానం




**పర్వతగిరి,(మార్చ్ 29)తరంగాలు:** మండలంలోని కొంకపాక గ్రామంలో ఉగాది పండుగ సందర్భంగా మండల స్థాయి కల్చరల్ అండ్ యూత్ స్పోర్ట్స్ అకాడమి ఆధ్వర్యంలో దాతల సహకారంతో క్రికెట్ టోర్నమెంట్ గత ఇరవై రోజులుగా నిర్వహించడం జరుగుతుంది. క్రికెట్ టోర్నమెంట్ లో భాగంగా శనివారం ఫైనల్ మ్యాచ్ లో కొంకపాక మరియు సంగెం జట్టులు తలపడగా, సంగెం జట్టు విజయం సాధించింది.మొదటి బహుమతిగా సంగెం జట్టుకు 15000/-రూపాయలను ధాత రాయబారపు వివేక్ చేతుల మీదుగా అందచేశారు. రెండవ బహుమతిగా కొంకపాక జట్టుకు 10000/-రూపాయలు షీల్డ్ ను దాతలు మాజీ ఎంపీటీసీ కరిమిల్ల మోహన్ రావు,చిట్టిమల్ల వెంకటేశ్వర్లు, కొయ్యాడ రాజు,బొక్కల ప్రమోద్, అలకుంట దేవేందర్ లు అందజేశారు.ఈ కార్యక్రమంలో క్రీడాకారులు,గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు...

# మృతుడి కుటుంబానికి అండగా మాజీ సర్పంచ్ జిల్లెల్ల రాములు



**కల్వకుర్తి,మార్చి29,తరంగాలు ప్రతినిధి:** కల్వకుర్తి మండలం జిల్లెల్ల గ్రామంలో అనారోగ్యంతో సేవకుల మధు శుక్రవారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మాజీ సర్పంచ్ జిల్లెల్ల రాములు మృతుడి కుటుంబాన్ని పరమార్శించి, ధైర్యం చెప్పి, మృతుడి తల్లి అలివేల కు 3వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. మృతుడి కుటుంబానికి అన్నివిధాలా అందుబాటులో ఉంటామని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి,దేవాలయ చైర్మెన్ కొమ్మ గోని రవి గౌడ్ , మాజీ కో ఆప్షన్ మెంబర్ బాల్ జంగయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎముక రవి కాంగ్రెస్ ఎస్సీ సెల్ గ్రామ అధ్యక్షుడు మహేందర్, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు పెరుమల్ల శ్రీశైలం, డొక్క జంగయ్య, మొక్తాల బాల్, జంగయ్య, చిక్కొండ శ్రీశైలం, ఎముక మహేష్, ఎముక శ్రీహరి, శివ సాయి, గోపాల్, పరమేష్, కట్ట రమేష్, జంగయ్య, ఆంజనేయులు, చెన్నయ్య, పర్వతాలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రధానోపాధ్యాయులు వెంకట్ రెడ్డి సేవలు ఎనలేనివి



**మిర్యాలగూడ ఆర్సీ,మార్చి 29,తరంగాలు:** చిల్లాపురం ప్రాథమిక పాఠశాల అభివృద్ధికి ప్రధానోపాధ్యాయులు వెంకట్ రెడ్డి అందించిన సేవలు ఎనలేనివని ఎంఈఓ బాలునాయక్ అన్నారు.వెంకట్ రెడ్డి ఉద్యోగ విరమణ సభ శనివారం పాఠశాల ఆవరణలో జరిగింది.ఈ సందర్భంగా ఎంఈఓ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రభుత్వ ఉపాధ్యాయులు పదవి విరమణ సహజమని ఆయన పేర్కొన్నారు. పేద విద్యార్థుల అభ్యున్నతిలో ప్రభుత్వ ఉపాధ్యాయుల పాత్ర మరువలేనిదని అన్నారు. ఎంతోమంది విద్యార్థులను ఆదర్శంగా తీర్చిదిద్ది ఉపాధ్యాయ వృత్తికి ప్రధానోపాధ్యాయులు కందుల వెంకట్ రెడ్డి వన్నె తెచ్చారని అన్నారు. విద్యార్థినీ, విద్యార్థులు ఉపాధ్యాయులు గ్రామ పెద్దలు వెంకట్ రెడ్డి ని సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో స్లాబ్ ప్రధానోపాధ్యాయులు కరుణాకర్ రెడ్డి,ఉపాధ్యాయులు, శ్రీనివాస్ రాజ్, అంబటి శ్రీనివాస్, ఆశలత, గ్రామ పెద్దలు సాతులూరు వెంకటేశ్వర్లు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు

# వరంగల్ జిల్లా ప్రజలకు తెలుగు నూతన సంవత్సర ఉగాది పండుగ శుభాకాంక్షలు

**బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్**



**వరంగల్ ప్రతినిధి,29మార్చి,తరంగాలు:** హిందూ సనాతన ధర్మం ప్రకారం భారతీయుల జరుపుకునే హిందూ పండుగలు అన్నియు ఉగాదితో ప్రారంభం అవుతాయి.ఉగాది పండుగ యుగానికి ఆరంభం అని మన హిందూ ధర్మ శాస్త్రాలు చెబుతున్నాయి. ఈ ఏడాది శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది పండుగ జిల్లా ప్రజలందరి జీవితలలో విజయాలు, సిరి సంపదలు సమృద్ధిగా సమకూరాలని,యువత కొత్త ఆశయాలు,ఆలోచనలతో ముందుకు సాగాలని,ప్రతి ఒక్కరి జీవితంలో కొత్త వెలుగులు నింపాలని కోరుకుంటూ... ఈ ఏడాది జిల్లా, రాష్ట్రము,దేశం అన్ని రంగాలల్లో దేశ ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో ముందుకు విజయపథాన సాగాలని బీజేపీ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ మనస్ఫూర్తిగా కోరుకుంటూ అందరికి ఉగాది పండుగ తెలుగు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# తెలంగాణ సర్వోదయ మండలి జిల్లా అధ్యక్షులుగా తడక శ్రీధర్ గౌడ్



**గణపురం మార్చి 29(తరంగాలు):** తెలంగాణ సర్వోదయ మండలి భూపాలపల్లి జిల్లా అధ్యక్షులుగా తడక శ్రీధర్ శనివారం ఎన్నికయ్యారు. రెండవ జిల్లా మహాసభల సందర్భంగా ఎన్నిక నిర్వహించారు. ప్రధాన కార్యదర్శిగా ఉడుత రవీందర్ అధికార ప్రతినిధి సమ్మిరెడ్డి, కోశాధికారిగా ఎండి అన్వర్ పాష ఉపాధ్యక్షుడిగా కొయ్యల గౌతమ్ గౌడ్ కార్యదర్శిగా పోషాల రాజు, యువజన అధ్యక్షునిగా పరకాల రవి వర్మ సన్నీ ఉపాధ్యక్షులుగా పత్యం శివకుమార్ ఎన్నికయ్యారు.

# జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పదవి విరమణ మహోత్సవం







**మహబూబాబాద్ జిల్లా బ్యూరో మార్చి 29 తరంగాలు:** వైద్య వృత్తి ఎంతో పవిత్రమైనదని పేదలకు నిస్వార్థమైన సేవలందించినప్పుడే వైద్యులు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల శామ్యూల్ అన్నారు.. శనివారం మహబూబాబాద్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా సేవలందించి పదవీ విరమణ చేస్తున్న సన్మానోత్సవానికి ముఖ్య అతిథులుగా విచ్చేసి మహబూబాబాద్ జిల్లాలోని ఒక నిరుపేద కుటుంబంలో పుట్టి డాక్టర్ మురళీధర్ అంచలంచలుగా ఎదిగి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి గా సేవలు




అందించడం ఎంతో అభినందనీయమని అన్నారు.మరొక ఆత్మీయ అతిథి రాష్ట్ర ఆరోగ్య సంచాలకులు డాక్టర్ రవీంద్ర నాయక్, పదవి విరమణ మహోత్సవానికి వచ్చి ఘనంగా సన్మానించి మాట్లాడుతూ, మానవసేవయే మాధవ సేవ అని పేర్కొంటూ మురళీధర్ చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు.ఈ కార్యక్రమంలో పూర్వము ఈ జిల్లాలో వైద్యాధికారులుగా పని చేసిన డాక్టర్ హరీష్ రాజ్, డాక్టర్ శ్రీరామ్, డాక్టర్ అంబరీష్, డాక్టర్ కళావతి భాయ్, ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ బిందు శ్రీ, డాక్టర్ సారంగం, డాక్టర్ నాగేశ్వర రావు, డాక్టర్ లక్ష్మీనారాయణ, డాక్టర్ సుధీర్ రెడ్డి , మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు, డిప్యూటీ డెమో ప్రసాద్, కేవి రాజు, పురుషోత్తం, శారద, గీతా హెల్త్ ఎడ్యుకేటర్లు, శ్రీనివాస్ సబ్ యూనిట్ ఆఫీసర్, రామకృష్ణ సబ్ యూనిట్ ఆఫీసర్ ఆఫీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రైతులు సంవత్సరంలోపు వడ్డీ చెల్లిస్తే 40 శాతం దీర్ఘకాలిక రుణాలు క్రాప్ లోన్ కు రాయితీ.

**-70వ మహాసభ లో ప్రకటించిన చైర్మన్ మురారి రవి.**

**చెన్నారావుపేట మార్చి 29 (తరంగాలు)** చెన్నారావుపేట మండలం లోని అమీనాబాద్ సహకార సంఘం లో అప్పులు తీసుకున్న రైతులు సంవత్సరంలోపు వడ్డీ చెల్లిస్తే 70 పైసల వడ్డీ చెల్లించాల్సి ఉంటుందని లేదంటే అదనంగా 50 పైసల వడ్డీ చెల్లించాల్సి ఉంటుందని వన్ సైడ్ సెటిల్మెంట్ కింద 100 కి 40 శాతం తీసేసి 60 శాతం కట్టాలని 70వ వార్షిక మహాసభలో చైర్మన్ మురారి రవి తెలిపారు. శనివారం నాడు జరిగిన 70వ వార్షిక సభ సమావేశము లో సహకార సంఘం యొక్క జమలు ఖర్చులు చెల్లింపులు చదివి వినిపించిన సంఘం సీఈవో పులి రమేష్.అనంతరం రైతుల అభిప్రాయాలను తెలపాలని చెప్పగా అమీనాబాద్ మాజీ సర్పంచ్ సిద్దనబోయిన రమేష్ లేచి మాట్లాడుతూ సంఘ అభివృద్ధికి గాను నూతన సభ్యత్వాలు తీసుకోవాలని కోరగా దానికి చైర్మన్ లేచి





సభలో తీర్మానం ప్రవేశపెట్టగా అందరూ చప్పట్లతో ఆమోదించారు.అనంతరం రైతులు కొందరు లేచి మాట్లాడుతూ సంఘంలో నూతన సభ్యులకు కూడా అప్పులు ఇచ్చేలా చర్యలు చేపట్టాలని కోరారు. దానికి చైర్మన్ మురారి రవి మాట్లాడుతూ ఈ సంఘ పరిధిలో 20 గ్రామపంచాయతీలు మరియుఅనుబంధ గ్రామాల మొత్తం సభ్యుల సంఖ్య 8271 ఉండగా సంఘంలో 1352 మంది రైతులు అప్పు పొందినారని మిగతా నూతన రైతులకు అప్పులు పొందాలంటే సంఘం యొక్క లావాదేవులు సరిగా నడిచేలా రైతులందరూసహకరించాలనిసంవత్సరం ఎళ్లకముందే వడ్డీలు చెల్లిస్తే మిగతా రైతులకు రుణాలు ఇవ్వడానికి బ్యాంకర్లు సిద్ధమనివారు తెలిపారని అన్నారు.అందుకు అప్పులు తీసుకున్న రైతులు సకాలంలో వడ్డీ చెల్లించి వారికి వడ్డీ రాయితీ కలిగేలా చూసుకొని మిగతా రైతులకు కూడా అప్పులు ఇచ్చే విధంగా సహకరించాలని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో సహకార సంఘం వైస్ చైర్మన్ పెండ్లి మల్లయ్య ,డైరెక్టర్లు బండి స్వరూప, భూక్య హుస్సేన్, మాదాపూర్ నరసయ్య, అనుముల ఏకాంతం, దొంతర బోయినకొమ్మాలు, అలవాలశాంతమ్మ ,మొగిలివెంకట్ రెడ్డి గడ్డాల స్వరూప, ముసుకు ఐలయ్య, అనుముల రవి, మల్లాడి వీరారెడ్డి సీఈవో పులి రమేష్ స్టాఫ్ అసిస్టెంట్స్ నార్లపురపు ఎల్లయ్య , పరికి అశోక్ సేల్స్ మెన్ కుళ్ళ ప్రవీణ్ కుమార్ మరియు 20 గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన ప్రభుత్వ జూనియర్ కళాశాల తక్షణమే ఏర్పాటు చేయాలి

**-కురవి మండల తాహ సిల్దార్ సునీల్ కుమార్ రెడ్డి వినతి పత్రం అందజేత.**

**-ప్రభుత్వ నిర్లక్ష్యం తగదు - విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచి చర్యలు తీసుకోవాలి!**

**-లంబాడీ స్టూడెంట్ ఆర్గనైజేషన్ (ఎల్ ఎస్ ఓ) మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు గుగులోతు శివవర్మ నాయక్.**

**-పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ నాయక్.**



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో మార్చి 29 తరంగాలు:** కురవి మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ విద్యార్థి సంఘాల నేతలు మండల తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎల్ ఎస్ ఓ జిల్లా అధ్యక్షులు గుగులోతు శివవర్మ నాయక్,పి.డి.ఎస్.యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్, మాట్లాడుతూ, కురవి మండల పరిధిలో వేలాది గిరిజన విద్యార్థులు ఉన్నా, ఇంటర్మీడియట్ విద్య కోసం ఇప్పటికీ వారు మహబూబాబాద్, ఖమ్మం, వరంగల్ వంటి దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇది విద్యార్థుల భవిష్యత్తుపై ప్రభావం చూపుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు.మండలంలోని ప్రభుత్వ పాఠశాల స్థలాన్ని వాణిజ్య ప్రయోజనాలకు కాకుండా విద్యా అవసరాల కోసం ఉపయోగించాలి. అదే ప్రదేశంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేస్తే వేలాది విద్యార్థులకు ప్రయోజనం కలుగుతుంది" అని పేర్కొన్నారు. "గత ప్రభుత్వం ఈ డిమాండ్‌ను పూర్తిగా నిర్లక్ష్యం చేసింది. ప్రస్తుత ప్రభుత్వం అయినా విద్యార్థుల ఆకాంక్షలను గౌరవించి తక్షణమే కురవి మండలంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల నిర్మాణానికి నిధులు కేటాయించాలి" అని డిమాండ్ చేశారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వ జూనియర్ కళాశాల నిర్మాణం ఎంతో అవసరమని, అలా చేయకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు ప్రభుత్వ జూనియర్ కళాశాల కోసం మేము నిద్రాహారాలు మానుకుని ఉద్యమిస్తాం. ఇది మా హక్కు. ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని తట్టుకోలేం అంటూ విద్యార్థి సంఘాల నాయకులు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు వెంకటేష్, రమేష్, ప్రకాష్, విజయ్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.విద్యను వ్యాపారంగా కాక, హక్కుగా చూడాలి. ప్రభుత్వం వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలి అని డిమాండ్ చేశారు.

# ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ నిర్మాణానికి శంకుస్థాపన

**-ఉగాది పర్వదినాన ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ నిర్మాణానికి శంకుస్థాపన**
**-జాతీయ రహదారుల నిర్మాణంతో ఖమ్మం నగరానికి రింగ్ రోడ్ ఏర్పాటు**
**-భద్రాద్రి ఆలయ అభివృద్ధికి భూసేకరణ నిమిత్తం 34 కోట్ల నిధులు మంజూరు**
**-ఉగాది నుంచి సన్న బియ్యం సరఫరా**




**ఖమ్మం జిల్లా బ్యూరో/మార్చి 29 తరంగాలు ఖమ్మం :** ఉగాది పర్వదినం నాడు ఖమ్మం జిల్లాలో నూతన ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరుగుతుందని రాష్ట్ర వ్యవసాయ ,మార్కెటింగ్, సహకార ,చేనేత,జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మంత్రి మీడియా సమావేశం ఏర్పాటు చేసారు.సమావేశంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ... ఖమ్మం ప్రజలకు, పాత్రికేయులకు,రైతాంగ సోదరులకు తెలుగు నూతన నామ సంవత్సర ఉగాది పర్వదినం శుభాకాంక్షలు తెలిపారు.సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఖమ్మం జిల్లా సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందని అన్నారు.ఖమ్మం జిల్లా ప్రధాన ప్రాజెక్టు సీతారామ ఎత్తిపోతల పథకం క్రింద 600 కోట్లు ఖర్చు చేసి నిర్మాణాలు పూర్తి చేసి 101 కిమి కాల్వలో నీరు తీసుకొని వచ్చామని,ఆరు నెలల వ్యవధి కాలంలో 1500 క్యూసెక్కుల పరిమాణంతో రాజీవ్ కెనాల్ 9 కిలోమీటర్ల మేరకు పూర్తి చేసి సాగర్ కాల్వకు లింక్ చేసి,మొన్న సాగునీరు ఇబ్బందులు వచ్చినప్పుడు వైరా,తల్లాడ,పెనుబల్లి వెంసూర్ మండలాలతో పాటు ఎగువన పినపాక, కొత్తగూడెం, అశ్వరావుపేట నియోజకవర్గాల్లోని పంటలు కూడా కాపాడుకోవడం జరిగిందని అన్నారు. కాల్వల నిర్మాణ పనుల సవరణ అంచనాలకు ముఖ్యమంత్రి ఆమోదం తెలిపారని, దీని ద్వారా పినపాక, కొత్తగూడెం, అశ్వారావుపేట,వైరా నియోజకవర్గాల్లో సుమారు లక్షా 20 వేల ఎకరాలు,సాగర్ క్రింద లక్షా 20 వేల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ,సత్తుపల్లి నియోజకవర్గంలో సుమారు 80 వేల ఎకరాలకు నీళ్లు ఇచ్చే అవకాశం ఉంటుందని అన్నారు.భద్రాద్రి దేవాలయ అభివృద్ధికి టెంపుల్ చుట్టూ భూ సేకరణ చేయాల్సిన అవసరం ఉందని,ఆగమ శాస్త్రం ప్రకారం పండితులు చెప్పినట్లు అభివృద్ధి చేసుకోవచ్చని అన్నారు.సీఎం మొదటి దశ క్రింద భూసేకరణకు 34 కోట్లు మంజూరు చేయడం జరిగిందని అన్నారు.సింగరేణి ఆధ్వర్యంలో గతంలో నడిచే మైన్స్ కాలేజి ని ఇంజనీరింగ్ కళాశాలగా మార్చామని, జియోలజి సంబంధించి విశ్వ విద్యాలయం ఏర్పాటు చేయాలని కోరగా,సీఎం నిపుణులతో చర్చించి కొత్తగూడెంలో ఎర్త్ సైన్స్ విశ్వ విద్యాలయం ఏర్పాటుకు అనుమతి ఇవ్వడం జిల్లా ప్రజలకు, రాష్ట్ర, దేశ ప్రజలకు ఉపయోగపడుతుందని, దానికి సంబంధించిన ప్రభుత్వ ఉత్తర్వులు రానున్నాయని అన్నారు.కొత్తగూడెం విమానాశ్రయం ఏర్పాటుకు కృషి చేయాలని కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని అన్నారు.పాండురంగాపురం నుంచి విష్ణుపురం రైల్వే లైన్ మంజూరు కావడం జరిగిందని, ఇందులో భాగంగా పాండురంగాపురం నుంచి సారపాక వరకు రైల్వే లైన్ వేస్తే భద్రాచలంకు రైల్వే కనెక్టివిటి వస్తుందని అన్నారు.అమరావతి-భద్రాచలం జాతీయ రహదారి పనులు పూర్తి చేసుకున్నామని, హైదరాబాద్ -ఇల్లెందు-భద్రాచలం జాతీయ రహదారి పనులు వేగంగా జరుగుతున్నాయని, భద్రాచలం- ఏటూరు నాగారం మీదుగా మహారాష్ట్రకు కూడా జాతీయ రహదారి వచ్చేలా కృషి చేస్తున్నామని అన్నారు.ఆగస్టు 15 నాటికి ఖమ్మం నుంచి రాజమహేంద్రవరం జాతీయ రహదారి పనులు పూర్తి అవుతాయని అన్నారు.ఖమ్మం జిల్లాలో అన్ని నియోజక వర్గాలను కవర్ చేస్తూ జాతీయ రహదారి నిర్మాణాలకు ప్రణాళికలు చేశామని అన్నారు. జాతీయ రహదారుల నిర్మాణం పూర్తయితే ఖమ్మం నగరానికి రింగ్ రోడ్డుగా ఉపయోగపడుతుందని, ట్రాఫిక్ సమస్యలు తగ్గిపోతాయని అన్నారు. ఉగాది పర్వదినాన ఖమ్మం జిల్లాలో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ శంకుస్థాపన ఉంటుందని అన్నారు.రైతులు నిర్భయంగా ఆయిల్ పామ్ సాగు చేయవచ్చని తెలిపారు.రాష్ట్ర వ్యాప్తంగా 14 ఆయిల్ పామ్ ఫ్యాక్టరీలు 3 సంవత్సరాలలో ప్రారంభించడం జరుగుతుందని మంత్రి తెలిపారు.పేదలకు ఉపయోగపడే విధంగా సన్న బియ్యం ఉగాది నుండి ఇవ్వాలని నిర్ణయించా మన్నారు.గ్రానైట్ పరిశ్రమ మీద ఆధారపడే యువకులకు లాభం చేకూర్చేలా నిబంధనలు, మార్గదర్శకాలు మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.పాత నేలకొండపల్లి రోడ్డుకు కేంద్ర ప్రభుత్వం నుంచి 20 కోట్ల మంజూరు జరిగిందని అన్నారు.సన్నబియ్యం ధాన్యానికి బోనస్ డబ్బులు ప్రభుత్వం విడుదల చేసిందని,ఎక్కడైనా గ్యాప్ ఉండి రైతులకు రాకపోతే కలెక్టర్,జిల్లా వ్యవసాయ అధికారులు పర్యవేక్షించాలని మంత్రి సూచించారు.మార్చి నెలాఖరు నాటికి రైతు భరోసా నిధులు జమ చేయడం జరుగుతుందని మంత్రి తెలిపారు.ఈ మీడియా సమావేశంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస రెడ్డి, ఖమ్మం ఆర్డిఓ నరసింహారావు, నేషనల్ హై వే మేనేజర్ దివ్య,జిల్లా వ్యవసాయ శాఖాధికారి పుల్లయ్య, జిల్లా సహకార అధికారి గంగాధర్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎంజీఎం ఆసుపత్రిని ప్రక్షాళన చేయండి

**-తక్షణమే సమస్యలు పరిష్కరించాలి**
**-జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేసిన బీజేపీ నాయకులు**
**-అడిషనల్ డీఎంఈ పోస్ట్ ని భర్తీ చేయాలి**
**-పూర్తిస్థాయి సూపరింటిండెంట్‌ను నియమించాలి**
**-ఆక్సీజన్ ప్లాంట్ నిర్వహణ సక్రమంగా నిర్వహించాలి**
**-బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్**



**వరంగల్ ప్రతినిధి,29మార్చి,తరంగాలు:** పేదలకు అత్యంత ముఖ్యమైన ఎంజీఎం ఆస్పత్రిని యుద్ధప్రాతిపదికన ప్రక్షాళన చేయాలని,వెంటనే తగిన నిధులు కేటాయించి సమస్యల్ని పరిష్కరించాలని బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఎంజీఎంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శనివారం వరంగల్ జిల్లా కలెక్టర్ సత్యశారద కు జిల్లా బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందించారు. అనంతరం కలెక్టర్ తో గంట రవికుమార్ మాట్లాడుతూ ఏళ్ల నుంచి పాలకుల నిర్లక్ష్యం, అధికారుల పట్టింపులేని తనంతో వరంగల్‌లోని ఎంజీఎం ఆస్పత్రి అధ్వానస్థితికి చేరిందన్నారు. ఆస్పత్రిలో సరిపడా బెడ్లు,వీల్‌చైర్లు,స్ట్రేచర్లు లేవని వాపోయారు.దశాబ్దాలుగా ఉత్తర తెలంగాణకు పేదలకు పెద్ద దిక్కుగా,వేలాది మంది ప్రాణాలు కాపాడిన ఎంజీఎం ఆస్పత్రి.. పాలకుల నిర్లక్ష్య వైఖరితో దయనీయంగా మారిందన్నారు.ఏళ్లు గడుస్తున్నా ఖాళీలను భర్తీ చేయడం లేదని ప్రభుత్వాన్ని రవికుమార్ తప్పుబట్టారు.ఎంజీఎంకు ఇంచార్జ్ సూపరింటెండెంట్ తోనే కాలం వెల్లదీస్తున్నారని,దాంతో వైద్యులు,సిబ్బంది ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని, ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేక సిబ్బంది డబ్బుల కోసం రోగులను పీక్కుతుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఎంజీఎంలో వైద్య పరికరాలు అందుబాటులో లేక రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, 2డి,ఈసీవో పరీక్షలు కరువయ్యాయన్నారు.సిటీ-ఎంజోగ్రామ్,ఆక్సీజన్ ప్లాంట్ యంత్రాలు వెంటనే మరమ్మతు చేయాలని డిమాండ్ చేశారు .ఏఎంసీ,ఆర్సీయూ వార్డులో వంద పడకల చొప్పున అదనపు బెడ్లు వేయాలన్నారు. ఎంజీఎంలో సరిపడా బెడ్లు లేకపోవడంతో ఒకే బెడ్డుపై ఇద్దరుముగ్గురుని పడుకోబెట్టాల్సిన దుస్థితి వచ్చిందని, పాలకుల నిర్లక్ష్యానికి ఇదే నిదర్శనమని రవికుమార్ ధ్వజమెత్తారు. ఎంజీఎంలో వైద్య సేవలు అధ్వానంగా మారినా,పేదలు పడరానిపాట్లు పడుతున్నా జిల్లాకు చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు చేతగాని దద్దమ్మలుగా చూస్తూ ఉన్నారని రవికుమార్ విమర్శలు గుప్పించారు. ఎంజీఎంలో మరుగుదొడ్లు కంపుకొడుతున్నా ఎవరికీ పట్టడం లేదని మండిపడ్డారు.అంతేకాదు వార్డుల్లో ఫ్లోరింగ్ ఎక్కడికక్కడే తేలిపోయాయని,పైకప్ప నుంచి పెచ్చులు ఊడుతున్నాయని వాపోయారు. ఫ్యాన్లు కూడా పనిచేయకపోవడంతో కొందరు ఇంటినుంచి తెచ్చుకుంటున్నారని వాపోయారు.ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు,ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండేటి శ్రీధర్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్,రత్నం సతీష్,జిల్లా ప్రధాన కార్యదర్శులు బాకం హరిశంకర్,డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు కనుకుంట్ల రంజిత్ కుమార్,ఎరుకుల రఘునారెడ్డి,మాచర్ల దీన్ దయాల్,గడల కుమార్,ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు బన్న ప్రభాకర్,వరంగల్ జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు బైరి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ను కలిసిన

**చెన్నారావుపేట సహకార సంఘం వైస్ చైర్మన్ చింతకింది వంశీ.**



**చెన్నారావుపేట మార్చి 29 (తరంగాలు)** చెన్నారావుపేట ప్రాథమిక సహకార సంఘం వైస్ చైర్మన్ చింత కింది వంశీ శనివారం నాడు నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి తో కలిసి మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు నుమర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా నర్సంపేట నియోజకవర్గం లోని రాజకీయల గూర్చి చర్చలు జరపడం జరిగింది రాబోయే రోజుల్లో బిఆర్ఎస్ పార్టీ చేయబోయే కార్యక్రమాల గురించి దిశా నిర్దేశం చేయడం జరిగిందని ఈ యొక్క కలయిక వలన యువ నాయకుడైన వంశీ చెన్నారావుపేట మండలంలోని రాజకీయాల్లో చురుకైన పాత్ర పోషించబోతున్నాడని చెన్నారావుపేట మండలంలో చర్చనీయాంశంగా మారింది.

## మంత్రి పదవికి అర్హతలో ప్రథముడు

**నర్సంపేట ఎమ్మెల్యే దొంతి**
**ఎమ్మెల్యే దొంతిని మంత్రి పదవితో గౌరవించాలి**
**మాజీ ఎంపీపీ కేతేడి వీరారెడ్డి**



**చెన్నారావుపేట మార్చి 29 (తరంగాలు)** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వంలో వరంగల్ జిల్లా సీనియర్ నాయకుడు, రాజకీయ నిబద్ధతకు నిదర్శనమైన వ్యక్తి, మంత్రి పదవీకి అర్హతలో ప్రథముడైన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి మంత్రి పదవీ ఇచ్చి గౌరవించాలని నర్సంపేట నియోజకవర్గ నాయకులు చెన్నారావుపేట మాజీ ఎంపీపీ కేతిడి వీరారెడ్డి కోరారు. ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఖాళీగా వున్న మంత్రి పదవులను భర్తీ చేస్తున్న నేపథ్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలో సీనియర్ నాయకునికి మొదటగా ప్రాధాన్యత నివ్వాలన్నారు. కాంగ్రెస్ పార్టీ కోసం దొంతి మాధవరెడ్డి 40 ఏళ్లుగా చేసిన త్యాగాన్ని హైకమాండ్ గుర్తించి మంత్రి పదవీని కట్టబెట్టాలన్నారు. నర్సంపేట నియోజక వర్గంలో కాంగ్రెస్ జెండా ఎగురవేసిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అమీనాబాద్ గ్రామ సర్పంచ్ గా తన రాజకీయ ప్రస్థానాన్ని మొదలుపెట్టి సొసైటీ చైర్మన్, డీసీసీబీ చైర్మన్గా, ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్యక్షులుగా, ఏఐసీసీ సభ్యులుగా పదవులు చేపట్టి క్రమశిక్షణతో కాంగ్రెస్ పార్టీ ఎదుగుదల కోసం అహర్నిశలు కష్టపడిన సీనియర్ నాయకుడిని హైకమాండ్ గుర్తించాలన్నారు. ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్, తెలంగాణ ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ లను కోరారు.

## పోలీస్ బందబస్తు నడుమ 10వ తరగతి పరీక్షలు ప్రశాంతం. ఏ. ఎస్. ఐ.లక్ష్మణమూర్తి






**చెన్నారావుపేట మార్చి 29 (తరంగాలు)** చెన్నారావుపేట మండలంలోని అమీనాబాద్ మోడల్ స్కూల్ మరియు చెన్నారావుపేట హై స్కూల్ యందు ఏర్పాటుచేసిన పదవ తరగతి పరీక్ష సెంటర్లలో ఈరోజు అనగా శనివారం నాడు చెన్నారావుపేట ఎఎస్ ఐ లక్ష్మణమూర్తి ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది.విద్యార్థిని విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలు వ్రాయడం జరిగింది. మళ్లీ రెండవ తారీకు నాడు జరిగే సోషల్ ఎగ్జామ్ వరకు అనగాఆది,సోమ ,మంగళవారాలు ప్రభుత్వం సెలవు ప్రకటించడం జరిగింది.